Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి:4 సంచిక:154
పేజీలు - 8 వెల- రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

ఆదివారం 10, డిసెంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## సంక్షేమానికి తొలి అడుగు



3లో..

## ఆర్థికశాఖపై భట్టి సమీక్ష



### అధికారులతో వాస్తవ పరిస్థితులపై ఆరా

హైదరాబాద్,డిసెంబర్9 : కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల హామీలపై కసరత్తు చేస్తోంది. పథకాలకు అవసరమైన నిధులకు సంబంధించి దృష్టి సారించింది. ఈ క్రమంలో ఆర్థిక శాఖను కేటాయించిన తర్వాత తొలి సారిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సెక్రటేరియట్‌కు వచ్చిన సందర్భంగా ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె రామకృష్ణారావు, సెక్రటరీ టి కె. శ్రీదేవి, జాయింట్ సెక్రటరీలు కృష్ణ భాస్కర్, కే హరిత, అడిషనల్ సెక్రటరీ ఆర్ రవి, వివిధ శాఖల ఉన్నత అధికారులు స్వాగతం పలికారు. ఆర్థిక శాఖ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.కీలక అంశాలపై చర్చిం చినట్లు తెలుస్తోంది. ప్రధానంగా రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి , స్థితిగతులు ఆరు గ్యారెంటీ స్కీంల కోసం నిధులు సమీకరణ తదితర అంశాలపై సమీక్ష జరిపారు. తెలుస్తోంది.ఆర్థిక స్థితిపై వాస్తవాలను తెలుసుకునే ప్రయత్నంలో భట్టి ఉన్నారు.

# మల్లు భట్టి విక్రమార్క తొలి కేబినేట్

- తొలిసారి డిప్యూటీ సిఎంగా భట్టి
- గతంలోనూ ఐటీశాఖను నిర్వహించిన శ్రీధర్ బాబు
- నలుగురు సిఎంల వద్ద పనిచేసిన అనుభవం
- అందరిలో సీనియర్‌గా తుమ్మల రికార్డు



హైదరాబాద్,డిసెంబర్9 : కాంగ్రెస్‌లో ఉపముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన మల్లు భట్టి విక్రమార్క తొలిసారి కేబినేట్ లో చేరారు. ఇక రేవంత్ నేరుగా సిఎంగా పదవిని అంకరించారు. అన్నింటికి మించి తుమ్మల నాగేశ్వర రావు పలువురు సిఎంలతో పనిచేసిన అనుభం ఉన్న నేతగా, సీనియర్‌గా ముందు వరసలో ఉంటారు. భట్టి విక్రమార్కకు... తొలిసారిగా మంత్రి పదవి దక్కింది. 2009లో తొలిసారిగా మధిర నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2014, 2018 ఎన్నికల్లోనూ మధిర నుంచి గెలిచి హ్యాట్రిక్ సాధించారు. ఇప్పుడు 2023లోనూ మధిర ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2009 నుంచి 2011 వరకు చీఫ్ విప్‌గా పనిచేశారు భట్టి విక్రమార్క. 2011 నుంచి 2014 వరకు డిప్యూటీ స్పీకర్‌గా వ్యవహరించారు. 2018 నుంచి తెలంగాణ అసెంబ్లీలో సీఎల్పీ నేతగా పనిచేశారు. 2023లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో డిప్యూటీ సీఎంతోపాటు తొలిసారి మంత్రి పదవి చేపట్టారు. ఆర్థిక శాఖతోపాటు విద్యుత్ శాఖను భట్టికి కేటాయించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం.. ఆర్థిక శాఖ మంత్రిగా హరీశ్‌రావు ఉండగా.. విద్యుత్ శాఖ మంత్రిగా జగదీశ్‌రెడ్డి పనిచేశారు. 2014లో టీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కడియం శ్రీహరి, మహమద్ అలీ డిప్యూటీ సీఎంగా ఉన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆర్థిక శాఖతోపాటు విద్యుత్ శాఖను కూడా కేటాయించారు. తుమ్మల నాగేశ్వరరావు... ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. ఉమ్మడి ఏపీలో చిన్ననీటి పారుదల శాఖ, ప్రొహిబిషన్, భారీ, మధ్యతరహా నీటి పారుదలశాఖ, ఎక్సైజ్, ఆర్అండ్‌బీ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2014లో కేసీఆర్ కేబినెట్‌లో ఆర్అండ్‌బీ శాఖ మంత్రిగా పనిచేశారు. మిగతా 3లో..

## మాజీమంత్రి తలసాని ఓఎస్‌డి నిర్వాకం

### కీలక ఫైళ్లను ఎత్తుకెళ్లిన అధికారి

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

హైదరాబాద్,డిసెంబర్9: మాసబ్‌ట్యాంక్ పశుసంవర్ధక శాఖలో కీలక ఫైళ్లు అదృశ్యం అయ్యాయి. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కల్యాణ్ ఆఫీస్‌లో ఇవి మాయం అయినట్లు తెలుస్తోంది. ఓఎస్డీ కల్యాణ్, ఆపరేటర్ మోహన్ ఎలిజ, వెంకటేష్, ప్రశాంత్‌పై అధికారులు అనుమానంవ్యక్తం చేస్తున్నారు. కిటికీ గ్రిల్స్ తొలగించి ఫైళ్లు ఎత్తుకెళ్లి నట్లు సీసీ కెమెరాలోదృశ్యాలురికార్డు అయ్యాయి.కార్యాలయంలో ముఖ్య మైన ఫైళ్లు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం నాడే ఇవి మాయం అయినట్లు అధికారులు గుర్తించారు. ఆఫీస్‌లో చెల్లాచెదురుగా ఫైళ్లు పడి ఉండడం అందులో ముఖ్యమైన ÷ళ్లు లేకపోవడంతో అక్కడి అధికారులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సెంట్రల్ జోన్ డీసీపీ శ్రీనివాస్ బృందం రంగంలోకి దిగింది. కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఘటనాస్థలంలో డీసీపీ శ్రీనివాస్‌కి కొన్ని ఆధారాలు సేకరించినట్లు సమాచారం. ఈ ఆధారాలతో డైరెక్టర్‌ను డీసీపీ శ్రీనివాస్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఫైల్స్ మాయంపై ఎలాంటి సమాచారం లేదని డైరెక్టర్ తెలిపారు. ఫైల్స్ అదృశ్యంపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నామని డీసీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు.

# కొత్తగా కొలువుదీరిన తెలంగాణ ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారోత్సవం





హైదరాబాద్,డిసెంబర్9 : తెలంగాణ మూడో అసెంబ్లీ కొలువుదీరింది. శనివారం ఉదయం 11 గంటలకు శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ.. ఎమ్మెల్యేల చేత ప్రమాణస్వీకారం చేయించారు. మొదట సీఎం రేవంత్ రెడ్డి, ఆ తర్వాత మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు ప్రమాణం చేశారు. అనంతరం ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 60 మంది, బీఆర్‌ఎస్ నుంచి 32 మంది, ఎంఐఎం నుంచి ఆరుగురు, సీపీఐ నుంచి ఒకరు ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు.

### ప్రమాణం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీరే..

రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, చిట్టెం పర్ణికా రెడ్డి, మట్టా రాగమయి, పద్మావతి రెడ్డి, యశస్విని రెడ్డి, ఆది శ్రీనివాస్, ఆది నారాయణ, ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, అనిరుధ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, బాలు నాయక్ నేనావత్, చిక్కుడు వంశీకృష్ణ, విజయ రమణారావు, దొంతి మాధవరెడ్డి, గడ్డం ప్రసాద్ కుమార్, గడ్డం వినోద్, గండ్ర సత్యనారాయణ రావు,

మిగతా 3లో..


# ఉచితబస్సు ప్రయాణ పథకం ప్రారంభం

### లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్



హైదరాబాద్,డిసెంబర్9 : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని సీఎం రేవంత్, మంత్రులు, ప్రొటెం స్పీకర్ ప్రారంభించారు. శాసనసభ ఆవరణలో మహాలక్ష్మి, చేయూత పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ నుంచి ఎక్కడకి అయినా బస్సుల్లో ఇక నుంచి ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీలలో ఉచితం. అసెంబ్లీ ఆవరణలో మూడు బస్‌లను ప్రారంభించారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని సైతం సీఎం రేవంత్ ప్రారంభించారు. ఇదే సందర్భంలో వరల్డ్ ఛాంపియన్, కామన్వెల్త్ గోల్డ్ మెడలిస్ట్, బాక్సర్ నిఖత్ జరీన్‌కు పారిస్ ఒలింపిక్స్ సన్నద్ధత కోసం రూ.2 కోట్ల చెక్‌ను రేవంత్ అందించారు.ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఈరోజు తెలంగాణ ప్రజలకు పండగరోజన్నారు. 2009, డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. తెలంగాణ తల్లి అంటే సోనియమ్మ రూపం కనిపిస్తుందన్నారు. తనది తెలంగాణ అని చెప్పుకునే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారని రేవంత్ కొనియాడారు. తెలంగాణ మిగతా 3లో..

## ప్రజానాడి




# రైతుబంధుపై స్పష్టత ఇవ్వండి

- ఎప్పటిలోగా జమచేస్తారో చెప్పండి
- అప్పడే విమర్శలు మొదలు పెట్టిన హరీష్ రావు



హైదరాబాద్,డిసెంబర్9 : అధికారం పక్షమైనా.. ప్రతిపక్షమైనా ఎప్పటికీ తాము ప్రజల పక్షాన నిలబడుతామని మాజీ మంత్రి హరీశ్‌రావు తేల్చిచెప్పారు. అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 9వ తేదీన రైతు బంధు కింద రూ. 15 వేలు ఇస్తామని చెప్పారని..రైతుబంధు ఎప్పుడు ఇస్తారో చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యేలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూనే రైతుబంధుపై ప్రశ్నలు వేశారు.. రైతాంగం అంతా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కోసం వేచిచూస్తోందని తెలిపారు. వడ్లు అమ్ముకొకండి.. తాము బోనస్‌తో వడ్లు కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. అధికారంలోకి వచ్చారు.. రూ. 500 బోనస్‌తో వడ్లు ఎప్పుడు కొంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మిగ్‌జాం తుపాను కారణంగా కొన్ని చోట్ల వడ్లు తడిశాయని, అలాంటి రైతులను ఆదుకోవాలని హరీశ్‌రావు కోరారు. ప్రభుత్వం నుంచి కొంత స్పష్టత కావాలని.. విమర్శలు చేయడానికి తాము రాలేదన్నారు. వ్యవసాయ పెట్టుబడిపైన ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వలేదన్నారు. ఓ వైపు వర్షాలు పడుతున్నాయని.. బోనస్ యెప్పుడు ఇస్తారో ప్రభుత్వం మిగతా 3లో..

# 7.7శాతానికి చేరువగా జిడిపి

### ఇన్ఫిట్ ఫోరమ్ సదస్సులో ప్రధాని

### అత్యంత ప్రజాదరణ నేతగా ఎదిగిన మోడీ



న్యూఢిల్లీ,డిసెంబర్9 : భారతదేశ జిడిపి వృద్ధిరేటు 7.7 శాతానికి చేరువయ్యే అవకాశముందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. శనివారం ఢిల్లీలో జరిగిన 'ఇన్ఫినిటీ ఫోరమ్ 2.0' సదస్సులో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో భారత్ జిడిపి వృద్ధి రేటు 7.7కి చేరువయ్యే అవకాశం ఉంది. నేడు ప్రపంచం మొత్తం భారత్‌పైనే ఆశలు పెట్టుకుంది. ఈ ఆర్థిక వృద్ధి గత పది సంవత్సరాల్లో అమలు చేసిన ఆర్థిక సంస్కరణల ప్రతిబింబం. భారత్ నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫిన్‌టెక్ మార్కెట్‌లలో ఒకటి. జిఐఎఫ్‌టి ఇంటర్నేషనల్ ÷నాన్షియల్ సర్వీసెస్ సెంటర్ (ఐఎఫ్‌ఎస్‌సి) దాని కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది.' అని అన్నారు. ఇక ఈ సదస్సునుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 'గుజరాత్ ఇంటర్నేషనల్ ÷నాన్స్ టెక్ (జిఐఎఫ్‌టి) సిటీని కొత్త యుగం ప్రపంచ ఆర్థిక, సాంకేతిక సేవల ప్రపంచ నాడీ కేంద్రంగా మార్చాలని తమ ప్రభుత్వం కోరుకుంటుందని ఆయన అన్నారు. అలాగే గ్రీన్ క్రెడిట్స్ కోసం మార్కెట్ మెకానిజంను అభివృద్ధి చేయడంపై తమ ఆలోచనలను పంచుకోవాలని ఆయన నిపుణులను కోరారు. ఇదిలావుంటే ప్రధాని నరేంద్ర మోదీచరిష్మా మరో సారి ప్రపంచయవనికపై నిలిచింది. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా మోదీ మరోసారి తన పట్టు నిలుపుకున్నారు. యూఎస్ ఆధారిత కన్‌స్టలెన్సీ సంస్థ మార్నింగ్ కన్సల్ట్ డిసెంబర్ 7న విడుదల చేసిన డేటా ప్రకారం.. మోదీ 76 శాతం రేటింగ్ తో అగ్రస్థానంలో నిలిచారు. మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రాడోర్ 66 శాతం ఆమోదం రేటింగ్‌తో జాబితాలో రెండో స్థానంలో ఉన్నారు.స్విస్ కాన్ఫెడరేషన్ అధ్యక్షుడు అలైన్ బెర్సెట్ 58 శాతం ఆమోదం రేటింగ్‌తో మూడో స్థానంలో నిలిచారు. బ్రెజిల్ లులా డ సిల్వా, ఆస్ట్రేలియాకి చెందిన ఆంథోనీ అల్బనీస్ వరుసగా నాలుగు, ఐదో స్థానాల్లో ఉన్నారు. అయితే జా ప్రెసిడెంట్ జో బిడెన్ 37 శాతం ఆమోదం రేటింగ్‌తో ఎనిమిదో స్థానానికి పరిమితమయ్యారు, చెక్ రిపబ్లిక్ ప్రధాన మంత్రి పీటర్ ఫియాలా అతి తక్కువగా 16 శాతం రేటింగ్ పొందారు. బ్రిటన్ ప్రధాన మంత్రి రిషి సునక్ 25 శాతం రేటింగ్ పొందారు. అయితే నిరాకరణల రేటింగ్ విషయానికొస్తే.. మోదీని 18 శాతం ప్రజలు వద్దనుకుంటున్నారు. వారం రోజుల పాటు ఆయా దేశాల్లో స్టడీ చేసి రిపోర్ట్ విడుదల చేశామని కన్‌స్టలెన్సీ అధికారులు తెలిపారు.మోదీ అంతర్జాతీయ రేటింగ్ లో అగ్రభాగాన నిలవడంపై బీజేపీ నేతలు ఆయన నాయకత్వాన్ని కొనియా డారు. మోదీ మ్యాజిక్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ సర్వే ప్రధాని పనితీరుకు నిదర్శనం అని చెబుతున్నారు.

# మంత్రులకు శాఖల కేటాయింపు



తెలంగాణ సీఎం
రేవంత్ రెడ్డి ప్రమాణం



ఉత్తమ్ కుమార్ రెడ్డి
- నీటిపారుదల, పౌరసరఫరాలు



శ్రీధర్‌బాబు,
- ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలు,పౌరసరఫరాలు



దామోదర రాజనర్సింహ
- వైద్య, ఆరోగ్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ



భట్టి విక్రమార్క
ఆర్థిక, విద్యుత్ శాఖ



కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి-
రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ



తుమ్మల నాగేశ్వరరావు
- వ్యవసాయం, చేనేత శాఖ



జూపల్లి కృష్ణారావు-
ఎక్సైజ్‌శాఖ, పర్యాటక శాఖ



కొండా సురేఖ
- అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ



పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిరోడ్లు -
రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ



పొన్నం ప్రభాకర్-
రవాణా, బీసీ సంక్షేమం



సీతక్క-
మహిళా శిశు సంక్షేమం, పంచాయతీరాజ్

హైదరాబాద్,డిసెంబర్9 : ఎట్టకేలకు మంత్రులకు శాఖలను కేటాయించారు. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్కకు ఆర్థిక శాఖను కేటాయించారు. అలాగే ఐటి, సభా వ్యవహారాలను శ్రీధర్ బాబుకు కేటాయించారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్టానంతో చర్చించిన సిఎం రేవంత్ కొత్తగా ప్రమాణం చేసిన 11 మంది మంత్రులకు శాఖలు కేటాయించారు. ఢిల్లీ వెళ్లి అధినాయకత్వంతో చర్చించి శాఖలు కేటాయించారు. ఆయా మంత్రులకు శాఖలు కేటాయించినట్టు రాజ్‌భవన్‌కు సందేశం సీఎం కార్యాలయం పంపించింది. సీఎం రేవంత్ రెడ్డి వద్దే హోంశాఖతోపాటు ఇతర కీలకమైన శాఖలు ఉండబోతున్నాయి. మిగతా మంత్రుల ఖాళీలు భర్తీ అయ్యేంత వరకు ఆ శాఖలు ఆయన చూస్తారు. ఆయన వద్ద మునిసిపల్ అడ్మి నిస్ట్రేషన్ ,అర్బన్ డెవలప్‌మెంట్, జనరల్ అడ్మినిస్ట్రేషన్, లా అండ్ ఆర్డర్, కేటాయించని విద్య ఇతర శాఖలు కూడా ఉన్నా యి. డిప్యూటీ సీఎంగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు కీలకమై న శాఖలు కేటాయించారు. ఆర్థిక శాఖతోపాటు విద్యుత్ శాఖ బాధ్యతలను కూడా అప్పగించారు. మిగతా మంత్రులకు కేటా యించిన శాఖలు ఇలా ఉన్నాయి. ఉత్తమ్ కుమార్ రెడ్డి – నీటి పారుదల, సీఏడీ, ఫుడ్ అండ్ సివిల్ సప్లై, దామోదర్ రాజ నర్సింహా– వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి– రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు– ఐటీ, ఎలక్ట్రానిక్స్, క మ్యూనికేషన్స్ ఇండస్ట్రీస్, కామర్స్ లెజిస్లేటివ్ అఫైర్స్, పొం గులేటి శ్రీనివాస్‌రెడ్డి– రెవన్యూ, హౌసింగ్, సమాచార శాఖల ను కేటాయించారు. పొన్నం ప్రభాకర్– రవాణా, బీసీ వెల్ఫేర్ శాఖ,కొండా సురేఖ– ఎన్విరాన్‌మెంట్, అటవీశాఖ, దేవాదాయ శాఖలను, అనసూయ సీతక్క – పంచాయతీ రాజ్, గ్రామీ ణాభివృద్ధి, స్త్రీశిశుసంక్షేమ శాఖలను,తుమ్మల నాగేశ్వరరావు– వ్యవసాయ శాఖ, చేనేత శాఖ, మార్కెటింగ్ కోఆపరేషన్, జూపల్లి కృష్ణారావు– ఎక్సైజ్ శాఖ, పర్యాటక సాంస్కృతిక శాఖలను కేటాయించారు.

## బిఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా కెసిఆర్

### ఏకగ్రీవంగా ఎన్నకున్న ఎమ్మెల్యేలు



హైదరాబాద్,డిసెంబర్9 : బీఆర్ఎస్ ఎల్పీ నేతగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికయ్యారు. శనివారం బీఆర్ఎస్ పీపీ నేత కేశవరావు అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో కేసీఆర్‌ను బీఆర్ఎస్ఎల్పీ నేతగా ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ ఎల్పీ నేతగా కేసీఆర్ పేరును మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రతిపా దించగా.. మాజీ మంత్రులు కడియం శ్రీహరి, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆమోదించారు. శాసనసభాపక్షం మిగతా కమిటీని ఎంపిక చేసే బాధ్యతను కేసీఆర్‌కు అప్పగిస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. కాగా... ఈ సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్ , పద్మారావు హాజరుకాలేదు. తుంటి ఎముక విరిగి యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కేసీఆర్ వెంట కేటీఆర్ ఉండగా.. పద్మారావు దైవ దర్శనం నిమిత్తం వేరే రాష్ట్రానికి వెళ్లడంతో సమావేశానికి గైర్హాజరయ్యారు. బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి బయలుదేరారు.

## ప్రోటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్

### రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్



హైదరాబాద్,డిసెంబర్9 : తెలంగాణ అసెంబ్లీ ప్రోటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఓవైసీ ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం ఉదయం రాజ్‌భవన్‌లో అక్బరుద్దీన్‌తో గవర్నర్ తమిళసై సౌందర రాజన్ ప్రమాణ స్వీకారం చేయించారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. మరోవైపు ఈరోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఉదయం 11 గంటలకు ప్రారంభం అయ్యాయి. కొత్త ఎమ్మెల్యేలతో ప్రోటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఈ సారి అసెంబ్లీకి కొత్తగా 51 మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎన్నికైన ప్రతీ ఎమ్మెల్యే గెలిచిన పత్రంరెండు కాపీలజిరాక్స్, రెండు ఫోటోలు తేవాలని అసెంబ్లీ సెక్రెటరీ ఆదేశాలు జారీ చేశారు.అక్బరుద్దీన్ ఓవైసీప్రోటెం స్పీకర్‌గా ఎన్నిక వల్ల బీజేపీ అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించింది. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం తరువాత స్పీకర్ ఎన్నిక నోటిఫకేషన్ వెలువడనుంది.

## అమరవీరుల స్తూపం వద్ద బీఆర్ఎస్ నేతల నివాళి

హైదరాబాద్,డిసెంబర్9 : గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అమరులకు నివాళులర్పించారు. శనివారం ఉదయం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు హరీశ్ రావు, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి సహా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆఎస్ఎల్పీ నేతగా పార్టీ అధినేత కేసీఆర్‌ను ఎన్నుకున్నారు. అనంతరం అసెంబ్లీ సమావేశానికి బయల్దేరారు. ఈ క్రమంలో అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరులకు జోహార్లు.., జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం శాసనసభకు చేరుకున్నారు. బీఆర్ఎస్ ఎల్పీ నేతగా కేసీఆర్‌ను ఎన్నికున్నట్లు తీర్మానాన్ని స్పీకర్, అసెంబ్లీ కార్యదర్శికి అందిచనున్నారు. కాగా, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ మరికాసేపట్లో ప్రమాణం చేయించనున్నారు.

## ఎంఎల్‌ఎలుగా ప్రమాణం చేసిన సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి



హైదరాబాద్,డిసెంబర్9 : తెలంగాణ మూడో శాసన సభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రమాణం చేయించారు. తొలుత సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణం చేశారు. అనంతరం ఆయన స్పీకర్‌ను కలిశారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు ప్రమాణం చేశారు. తర్వాత కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో అసదుద్దీన్ ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా, బీజేపీ ఎమ్మెల్యేలు సభకు గైర్హాజరయ్యారు.

## మహిళలకు ఉచిత బస్సులను ప్రారంభించి సిఎం, ప్రొటెం స్పీకర్



హైదరాబాద్,డిసెంబర్9 : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని సీఎం రేవంత్, మంత్రులు, ప్రొటెం స్పీకర్ ప్రారంభించారు. శాసన సభ ఆవరణలో మహాలక్ష్మి, చేయూత పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ నుంచి ఎక్కడకి అయినా బస్సుల్లో ఇక నుంచి ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీలలో ఉచితం. అసెంబ్లీ ఆవరణలో మూడు బస్‌లను ప్రారంభించారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని సైతం సీఎం రేవంత్ ప్రారంభించారు. వరల్డ్ ఛాంపియన్, కామన్వెల్త్ గోల్డ్ మెడలిస్ట్, బాక్సర్ నిఖత్ జరీన్‌కు పారిస్ ఒలింపిక్స్ సన్నద్ధత కోసం రూ.2 కోట్ల చెక్‌ను రేవంత్ అందించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఈరోజు తెలంగాణ ప్రజలకు పండగ రోజన్నారు. 2009, డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. తెలంగాణ తల్లి అంటే సోనియమ్మ రూపం కనిపిస్తుందన్నారు. తనది తెలంగాణ అని చెప్పుకునే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారని రేవంత్ కొనియాడారు. తెలంగాణ ప్రజల కోసం సోనియమ్మ ఆరు గ్యారంటీలను ఇచ్చారన్నారు. ఇవాళ ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అమలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు. మహిళలు ఈరోజు నుంచి రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చన్నారు. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణను సంక్షేమ రాజ్యంగా మారుస్తామని రేవంత్ తెలిపారు.

## రవాణా వ్యవస్థను గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తాం

### రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




హైదరాబాద్,డిసెంబర్9 :రవాణా వ్యవస్థను అతి త్వరలో గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీస కనెక్టివిటీని పెంచుతామన్నారు. అందరూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని సూచించారు. సోనియాగాంధీ పుట్టినరోజు కానుకగా నేటి నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభిస్తున్నామని చెప్పారు. సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా గాంధీభవన్ వద్ద జరిగిన కార్యక్రమంలో మంత్రి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రవాణా శాఖమంత్రిగా తొలి కార్యక్రమం తనతో ప్రాంభమవుతున్నదని వెల్లడించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం తరువాత ఉచిత బస్సు కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ఆరంభిస్తారని చెప్పారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 33 జిల్లాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలవుతుందని తెలిపారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన క్యాబినెట్‌లోని మంత్రులకు శాఖలు కేటాయించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కీలకమైన ఆర్థిక శాఖ అప్పగించగా, శ్రీధర్‌బాబుకు ఐటీ, పరిశ్రమల శాఖ కేటాయించారు. మరో సీనియర్ నేత అయిన ఉత్త మ్ కుమార్ రెడ్డికి నీటిపారుదల శాఖ అప్పగించారు. ఇక హోం, పుర పాలక, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలను ముఖ్యమంత్రి తనవద్దే ఉంచుకున్నారు.

## గవర్నర్‌కు బిజెపి ఎంఎల్‌ఎలు ఫిర్యాదు

హైదరాబాద్,డిసెంబర్9 : గవర్నర్ సెక్రటరీ సురేంద్ర మోహన్‌తో బీజేపీ ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. గవర్నర్ అందుబాటులో లేకపోవడంతో శనివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ సెక్రెటరీని ఎమ్మెల్యేలు కలిశారు. ఈ సందర్భంగా ప్రొటెం స్పీకర్ నియమాకంపై గవర్నర్ సెక్రెటరీకి కమలం పార్టీ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. సీనియర్‌ను కాకుండా ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్‌ను నియమించటాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ప్రోటెం స్పీకర్ ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ఉండటంతో ప్రమాణ స్వీకారానికి బీజేపీ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. ఎంఐఎం రజాకార్ల పార్టీ అని తెలంగాణలో రజాకారులు చేసిన ఆకృత్యాలను భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు గుర్తుచేస్తున్నారు.

## అత్యంత వేగంగా ఎదుగుతున్న భారత్ ఆర్థిక వ్యవస్థ

### ఫిక్కీ సదస్సులో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ,డిసెంబర్9 : ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉందని.. కాబట్టి భారత్ ఆర్థిక ప్రగతి ఇతర దేశాల ఆర్థిక ప్రగతిపై సైతం ప్రభావం చూపడం సహజమేనని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. భారతదేశాన్ని నేటి కాలంలో గ్రోత్ ఇంజిన్ అని పిలవడానికి ఇదే కారణమన్నారు. నేడు ప్రపంచంలోని ఐదు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ ఒకటిగా ఉందన్నారు. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫిక్కీ 96వ ఏజీఎంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దేశ ఆర్థికాభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. నేడు 2027 నాటికి ఎంతోమంది నిపుణులు తొలి మూడు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉంటామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. చైనా అభివృద్ధి వేగం తగ్గుతుందని, భారత్ అభివృద్ధి వేగం పుంజుకోనుందని నివేదిక పేర్కొంది. అంతకుముందు, ఫిక్కీ ఏజీఎంను ఉద్దేశించి కేంద్రమంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. 2047 నాటికి భారత్‌ను 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వం, పరిశ్రమలు సమిష్టిగా ఇందుకోసం ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికే ప్రపంచంలోని ఐదు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో భారత్ చేరిందని.. దేశంలో 600 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు ఉన్నాయన్నారు. ఇన్వెస్టర్లు భారత్‌కు తరలిరావడం మన ఆర్థిక వ్యవస్థపై విశ్వాసం పెరిగిందని తెలియజేస్తుందన్నారు. విదేశీ బ్యాంకర్లు భారతీయ కరెన్సీని ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైనదిగా పేర్కొంటున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు.

## సంక్షేమానికి తొలి అడుగు

### మహిళలను అభినందిస్తూ సిఎం రేవంత్ ట్వీట్



హైదరాబాద్, డిసెంబర్9 ) : ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల్లో ఒకటైన బస్సు ఉచిత ప్రయాణం 'మహాలక్ష్మి' పథకాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. బస్సులో ప్రయాణించారు. ప్రయాణికులకు పాసులను పంపిణీ చేశారు. తెలంగాణ ఆడబిడ్డలకు ట్వీట్టర్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. సంక్షేమానికి మొదటి అడుగు వేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. తెలంగాణ మహాలక్ష్ములకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. సోనియమ్మ ఇచ్చిన మాట ప్రకారం అన్న కార్యాచరణ మొదలైందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణ ఆడబిడ్డ మొహాల్లో ఆనందం చూడడమే ఇందిరమ్మ పాలన లక్ష్యమని రేవంత్ రెడ్డి అన్నారు. నేడు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

# ఎమ్మెల్సీ పదవులకు రాజీనామాలు

## కడియం, పల్లా, కౌశిక్ రెడ్డిల రాజీనామాలు ఆమోదం

**హైదరాబాద్,డిసెంబర్9:**ఎమ్మెల్సీ పదవులకు బిఆర్ఎస్ పార్టీ నేతలు పల్లా రాజేశ్వర్ రెడ్డి , కడియంశ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి శనివారం రాజీనామా చేశారు. తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని ఛైర్మన్ ఛాంబర్‌లో కలిసి తమ రాజీనామా లేఖలను అందజేశారు. సుఖేందర్ రెడ్డి వీరి రాజీనామాలకు ఆమోదం తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలుపొందిన కారణంగా తమ ఎమ్మెల్సీ పదవులకు వారు రాజీనామా చేశారు. నిబంధనల ప్రకారం 15రోజులలోపు ఏదో ఒక సభ్యత్వానికి రాజీనామా చేయాలి. ఖాళీ అయిన స్థానానికి ఎన్నికల కమిషన్ ఆరు మాసాల లోపు ఎన్నికలు నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో శాసన మండలి ఛైర్మన్‌గుత్తాని కలిసి ఎమ్మెల్సీలుగా రాజీనామా చేస్తున్నట్లు లేఖలు అందజేశారు.

# ప్రభుత్వ సలహాదారులు ఔట్

## తొలగిస్తూ ఉత్తర్వులు ఇచ్చి ప్రభుత్వం

**హైదరాబాద్,డిసెంబర్9 :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పలు మార్పులు వేగంగా చోటుచేసుకుంటున్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రభుత్వ సలహాదారులుగా ఉన్న ఏడుగురిని రేవంత్ ప్రభుత్వం తొలగించింది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. వీరితో పాటు స్పెషల్ ఆపీసర్లను కూడా రేవంత్ ప్రభుత్వం తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.రేవంత్ ప్రభుత్వం తొలగించింది వారిలో.. సీఎం ముఖ్య సలహాదారు సోమేశ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్ శర్మ, .సాంస్కృతిక, దేవాదాయ సలహాదారు కేవీ రమణా చారి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు చెన్నమనేని రమేష్, హోంశాఖ సలహాదారు అనురాగ్ శర్మ, ముస్లిం మైనారిటీ సంక్షేమ సలహాదారు ఏకే ఖాన్,అటవీ సంరక్షణ శాఖ ముఖ్య సలహాదారు శోభ,స్పెషల్ఆఫీసర్ హోదాలో ఉన్నవారిలో ఇరిగేషన్ అడ్వైజర్ ఎస్కే జోషి, ఫైనాన్స్ డిపార్టుమెంట్ స్పెషల్ ఆఫీసర్లు జీఆర్‌రెడ్డి, శివశంకర్, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ ఆఫీసర్లు సుధాకర్ తేజ, .ఇంధన సెక్టార్ స్పెషల్ ఆఫీసర్లు రాజేంద్ర ప్రసాద్ సింగ్, . ఉద్యాన శాఖ అడ్వైజర్ శ్రీనివాస్‌రావు ఉన్నారు. గత ప్రభుత్వ సలహాదారులతో పాటు స్పెషల్ ఆఫీసర్ హోదాలో ఉన్న అధికారుల నియామకాలను రద్దు చేస్తూ సీఎస్ తాజాగా ఉత్తర్వులు జారీచేయ డంతో వీరంతా ఇప్పుడు ఇంటిదారి పట్టనున్నారు. వీరి స్థానంలో ప్రొఫెసర్ కోదండరామ్, మరి కొంత మంది అధికారులను ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా నియమించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

# హామీలు నిలబెట్టుకోవడం మాకు ఎరుకే

## రెండు హామీలను ప్రారంభించింది హరీష్‌కు తెలీదా

## ఎమ్మెల్యే హరీష్ విమర్శలపై జూపల్లి ఆగ్రహం

**హైదరాబాద్,డిసెంబర్9 :** సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు కామన్ సెన్స్ లేకుండా మాట్లాడుతున్నారని.. ప్రభుత్వం ఏర్పడి రెండే రోజులవుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. తాము ఇచ్చిన హామీలను ప్రారంభించామని కూడా తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుందన్నారు. హరీశ్‌రావు వ్యాఖ్యలకు మంత్రి జూపల్లి కౌంటర్ ఇచ్చారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి జూపల్లి మాట్లాడుతూ... హరీష్‌రావు మైండ్ లేకుండా మాట్లాడుతున్నాడు. పదేళ్లు అధికారంలో ఉన్న వాళ్లు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదు. రెండురోజుల ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఏమనాలి. వీరికి అప్పుడే తొందర ఎక్కువైందన్నారు. రెండు రోజుల్లో మూడు పథకాలు ఇంప్లిమెంట్ చేశాం. మొన్నటి వరకు ప్రగతి భవన్‌కి పోవాలంటే అవకాశమే లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. రెండు రోజులకే గత ప్రభుత్వానికి, మా ప్రభుత్వానికి తేడా కనిపించింది. తెలంగాణ ఉద్యమంలో నేనూ పాల్గొన్నాను. తెలంగాణ వచ్చిన రోజు కంటే ఈరోజు తెలంగాణ ప్రజలు సంతోషంగా ఫీలవుతున్నారు. అమరవీరుల ఆత్మ ఈరోజు శాంతించింది. ప్రజలు ఏ లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారో అవి నెరవేరుస్తాం అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. అలాగే అవినీతికి సంబంధించి బిఆర్ఎస్ జవాబు చెప్పుకోవాల్సి ఉంటుందన్నారు.

# ఉచితబస్సు ప్రయాణ పథకం ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల కోసం సోనియమ్మ ఆరు గ్యారంటీలను ఇచ్చారన్నారు. ఇవాళ ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అమలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామ న్నారు. మహిళలు ఈరోజు నుంచి రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించ వచ్చన్నారు. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణను సంక్షేమ రాజ్యంగా మారుస్తామని రేవంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతి కుమారి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. అసెంబ్లీ ఆవరణ నుంచి ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు.

# రైతుబంధుపై స్పష్టత ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)

చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుబంధు రూ.15 వేలు ఇస్తామని చెప్పారని.. డిసెంబర్ 9న ఇస్తామని చెప్పింది కానీ ఇవ్వటం లేదని అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు నవంబర్ చివరి వారం డిసెంబర్ మొదటి వారంలో వేశామని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే రైతుభరోసా ఎప్పటిలోగా ఇస్తారో స్పష్టత ఇవ్వాలన్నారు. యాసంగి పంట వేసే సమయం వచ్చిందని.. దీనిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు. డిసెంబర్ 9 వచ్చినా ప్రభుత్వం నుంచి స్పందన లేదని హరీష్‌రావు నిలదీశారు.

# ఎవరెన్ని విమర్శలు చేసినా బిజెపిదే భవిష్యత్

## పార్లమెంటులో క్లీన్ స్వీప్ చేస్తాం: ఈటెల



**హైదరాబాద్,డిసెంబర్9** :ఎన్ని విమర్శలు వచ్చినా, తప్పుడు ప్రచారం చేసినా బీజేపీకి ప్రజలు ఎనిమిది సీట్లు కట్టబెట్టారని ఆ పార్టీ నేత ఈటల రాజేందర్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీకీ ఓట్లు సీట్లు పెంచేందుకు కృషి చేసిన బీజేపీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలు తమపై నమ్మకాన్ని విశ్వాసాన్ని పెంచుకున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గతంలో నాలుగు స్థానాలు గెలిపించారని.. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే అని నిరూపించారన్నారు. మోడీ గత తొమ్మిది సంవత్సరాల పాటు భద్రత, భరోసానే కాదు ప్రపంచవ్యాప్తంగా దేశ గొప్పతనాన్ని చాటిన వ్యక్తి అని కొనియాడారు. కరోనాను తట్టుకుని ఆర్థిక పురోగతి సాధిస్తున్న దేశం భారత్ దేశం అని చెప్పుకొచ్చారు. భారతదేశం చుట్టూ ఉన్న దేశాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని.. వాటిని ఆదుకున్న వ్యక్తి ప్రధాని మోడీ అని అన్నారు. మోడీ వచ్చిన తర్వాత కాశ్మీర్ వంటి ప్రాంతాల్లో కాల్పులు తగ్గిపోయాయన్నారు. భారతదేశం బార్డర్‌లో ఇంచు స్థలం కూడా కబ్జా కాకుండా జెండాలు పాతిన వ్యక్తి మోడీ అని కొనియాడారు. రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్‌లలో బీజేపీ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ విజయాన్ని ఆస్వాదిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేతలు మిగతా రాష్ట్రాల్లో ఈవీఎంలు ట్యాంపర్ అవుతున్నాయని ఆరోపిస్తున్నారన్నారు. రేపు పార్లమెంట్‌లో 400 స్థానాలు గెలవడమే లక్ష్యంగా మోడీ పని చేస్తున్నారని తెలిపారు. అయోధ్యలో అందరినీ ఒప్పించి రామాలయం కట్టిస్తున్న వ్యక్తి మోడీ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మోడీకే ఓటేస్తామని ప్రజలు చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతో చేస్తున్నవే అని చెప్పుకొచ్చారు. పేదలకు సొంతింటి కళ నెరవేర్చే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందని ఈటల రాజేందర్ వెల్లడించారు.

# బైకు దొంగల పట్టివేత

**రంగారెడ్డి,డిసెంబర్9 :** జిల్లాలో పోలీసుల తనిఖీల్లో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను పట్టుకున్నారు. జిల్లాలోని గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో గల మిర్ఖాన్ పేట చౌరస్తాలో ఈ నిందితులు దొంగతనాలకు పాల్పడుతుండగా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితులు బండారి శివ, ఉదయ్ కిరణ్ అనుమానాస్పందంగా తిరుగుతుండడంతో వీరిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుల దగ్గరి నుంచి మూడు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కి తరలించారు.

# కొత్తగా కొలువుదీరిన తెలంగాణ ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారోత్సవం



మధుసూదన్ రెడ్డి, బీర్ల ఐలయ్య, రామ్‌చందర్ నాయక్, కేఆర్ నాగరాజు, కే శంకరయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రేమ్ సాగర్ రావు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోరం కనకయ్య, రాజేశ్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జయవీర్ రెడ్డి, లక్ష్మీకాంతారావు, మదన్ మోహన్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మల్ రెడ్డి రంగారెడ్డి, మందుల సామేల్, మేడిపల్లి సత్యం, తుడి మేఘారెడ్డి, మురళీ నాయక్ భుక్యా, మైనంపల్లి రోహిత్, నాయిని రాజేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పటోళ్ల సంజీవ్ రెడ్డి, పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ మాలోత్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, రేకులపల్లి భూపతి రెడ్డి, టీ రామ్మోహన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, వెడ్మ బొజ్జు, వేముల వీరేశం, గడ్డం వివేక్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

## బీఆర్ఎస్ నుంచి ప్రమాణం చేసింది వీరే..

కోవా లక్ష్మి, లాస్య నందిత, పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, అనిల్ జాదవ్, అరికెపూడి గాంధీ, బండారి లక్ష్మారెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, చింతా ప్రభాకర్, దానం నాగేందర్, సుధీర్ రెడ్డి, గం గుల కమలాకర్, గూడెం మహిపాల్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, కేపీ వివేకానంద, కాలే యాదయ్య, కాలేరు వెంకటేశ్, కల్వకుంట్ల సంజయ్,మాణిక్‌రావు, మాధవరం కృష్ణారావు, మాగంటి గోపీ నాథ్, మర్రి రాజశేఖర్ రెడ్డి, ముఠా గోపాల్, ప్రశాంత్ రెడ్డి, డాక్టర్‌సంజయ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, తెల్లం వెంకట్రావ్, హరీశ్‌రావు, విజయుడు.

## ఎంఐఎం నుంచి ఆరుగురు ప్రమాణం

అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, జాఫర్ హుస్సేన్, కౌసర్ మెయినుద్దీన్, జుల్ఫికర్ అలీ, మహ్మద్ మాజీద్ హుస్సేన్, మహ్మద్ మోబిన్. సీపీఐ నుంచి ఒకరు కూనంనేని సాంబశివరావు



# కెసిఆర్ అవినీతి కోట ..బయటపడితే ఏం చేస్తారు !

రాజీనామా.. తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ సృష్టించిన ట్రెండ్ ఇది.. బహుశా తెలంగాణ ఉద్యమం తారాస్థాయికి తీసుకుని వెళ్లే క్రమంలో ఆయన వేసిన తొలి అడుగు ఇదే. ఆనాడు డిప్యూటి స్పీకర్‌గా ఉన్న కెసిఆర్ ఆ పదవికి, సిద్దిపేట శాసనసభ్యత్వానికి రాజీనామా చేయడం ప్రపంచ చరిత్రలో ఓ మైలురాయి. ఆయన రాజీనామా తెలంగాణ ప్రజల్లో ఉత్తేజం నింపింది. జై కెసిఆర్ అన్న నినాదాలకు బీజం వేసింది. అలా మొదలైన ఆయన రాజీనామాల పరంపర ఉద్యమ ప్రస్థానంలో అనేక మార్లు కొనసాగింది. ఇప్పుడు మళ్లీ అదే అస్త్రం ఆయన ఉపయోగించ బోతున్నారన్న ప్రచారం విస్తృతంగా సాగుతోంది. పార్లమెంట్ ఎన్నికల నాటికి గజ్వేల్ అసెంబ్లీకి రాజీనామా చేసి మెదక్ నుంచి పోటీకి దిగుతారని బిఆర్ఎస్ వర్గాల్లో అప్పుడే ప్రచారం మొదలయ్యింది. గతంలో ఉద్యమప్రస్థానంలో రాజీనామాలు చేసిన కెసిఆర్ ఇప్పుడు తన రాజకీయ భవిష్యత్ కోసం రాజీనామా చ ఏస్తారేమో చూడాలి. ఇందులో నిజమెంతో అన్నది త్వరలోనే తేలనుంది. ఎందుకంటే మరో మూడు నాలుగు నెలల్ఓ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రానుంది. ఇకపోతే అసెంబ్లీ సమావేశాల వేళ అనూహ్యంగా ఆయన కాలుజారి పడడం..ఆస్పత్రిలో చికిత్స పొందడం వల్ల భవిష్యత్ రాజకీయాలపై కొంత ప్రభావం పడింది. దీంతో కొంతకాలం ఆయన వ్యూహాలను అమలు చేయడం ఆగవచ్చు.. మరోవైపు శాసనసభాపక్ష నేతగా కెసిఆర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీనిని బట్టి ఆయన అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఆరోగ్యం కుదుటపడ్డ తరవాత రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇకపోతే తాజాగా నిరంతర విద్యుత్ ఇవ్వడం ఒక ఎత్తయితే.. ఇప్పుడా విద్యుత్ చెల్లింపుల కుంభకోణం బద్దలు కానుంది. దాదాపు 85వేల కోట్ల బకాయిలు ఉన్నట్లు తేలింది. చెల్లింపులకు..నిధుల విడుదలకు పొంతన లేకుండా పోయింది. సిఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షకు ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్ రావు హాజరు కాకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తనకు ఆహ్వానం లేదని చెబుతున్నా..అది నమ్మశక్యంగా లేదు. ఉదయం నుంచి టీవీల్లో ఈ విషయం ఘోషిస్తున్నా..ఆయన అందుబాటులోకి రాలేదు. విద్యుత్ పంపిణీలో కూడా నిజానిజాలు ఆశ్చర్యం గొలిపేలా ఉన్నాయి. విద్యుత్ పంపిణీ రికార్డులు అడిగతే అధికారులు తెల్లమొహం వేసినట్లుగా తెలుస్తోంది. అలాగే విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించిన వివరాలు కూడా అయోమయంగా ఉన్నాయి. ఈ క్రమంలో కెసిఆర్ అవినీతి, అక్రమాలపై రేవంత్ రెడ్డి సర్కార్ గట్టిగానే నిలదీసేలా ఉంది. దీనిపై శ్వేతపత్రం విడుదల చేసే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో ఇక్కడ ఇరాజకీయాలను కెసిఆర్ ఎలా ఎదుర్కొంటారన్నది చూడాలి. అసెంబ్లీలో ప్రతిపక్షం లేకుండా తాను చెప్పిందే వేదంగా..ధర్మోపన్యాసం ఇచ్చిన కెసిఆర్, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అవినీతిపై నోరువిప్పాలి. మొననటికి మొన్న కెసిఆర్ అనుంగు శిష్యుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కుంభకోణం బట్టబయలు అయ్యింది. ఏడున్నర కోట్లు ఆర్టీసికి, విద్యుత్ శాఖకు బకాయిపడ్డట్లు తేలిం ది. దీనిపై ఇప్పటిదాక నోరు మెదపలేదు. ఇవన్నీ చుట్టుముడుతున్న వేళ కెసిఆర్ ఒక్కరే రాజీనామా చేస్తారా లేక అవినీతిలో మునిగిన బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా రాజీనామాలు చేస్తారా అన్నది చూడాలి. రాజీనామాలతో ఇక జనాన్ని బుకాయించడం మాత్రం సాధ్యం కాకపోవచ్చు. రాజీనామా చేసినప్పుడల్లా ఆయన ఇమేజ్ మరింత పెంచుకోవడంలో కెసిఆర్ సక్సెస్ అయ్యారు. కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యమం కోసం పదవిని గడ్డిపోచతో సమానంగా విసిరి పారేశారు. పదవులను తృణప్రాయంగా వదిలేసి ప్రజల్లోకి వెళ్లడం...అన్న ట్రెండ్ కెసిఆర్‌కు మాత్రమే సాధ్యమయ్యింది. అసెంబల్‌ఈలో మళ్లీ లబ్ది పొందేందుకు గతంలో 9 నెలల ముందే అసెంబ్లీకి రాజీనామాలు చేసి ఎన్నికలకు వెళ్లారు. అప్పుడు లబ్దిపొందారు. కానీ రాజీనామాలు అన్ని వేళలా అనచ్చి రాకపోవచ్చు. ఆనాడు రాజీనామాలు అవసరం..ఇప్పుడు అలాంటి పనిచేస్తే ప్రజలు స్పందించకపోవచ్చు కూడా. తెలంగాణ ఉద్యమంలోనూ..తొలి నాలుగేళ్ల పాలనలోనూ కెసిఆర్ ఏది చేసినా ప్రజలు సమర్థించారు. కానీ గత ఐదేళ్ల కాలంలో అహంకారం తలకెక్కిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టారు. తాజాగా విద్యుత్ బకాయిల జాబితా చూస్తేనే ఇది అర్థం అవుతోంది. నిరంతర విద్యుత్ ముసుగులో అరా చకాలు నడిపారు. ఇది ఒక్కటే ఇప్పుడు బయటకు వచ్చిన వ్యవహారం. ఇక ఆర్థిక శాఖపైనే ప్రభుత్వం శ్వేతపత్రిం విడుదల చేయబోతోంది. అప్పు లకుప్ప వివరాలు సమర్పించబోతున్నది.మిషన్ భగీరథ.. కాళేశ్వరం ప్రాజెక్ట్.. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం..ఇవన్నీ కూడా అవినీతికి ఆలవాలంగా నిలిచాయి. నీళ్లు,నిధులు నియామకాలు అన్న స్లోగన్‌తో ఉద్యమాన్ని గమ్యం చేరేలా చేసి...అధికారం చేపట్టిన తరవాత ఈ పదేళ్లలో ఇంతగా అవినీతికి పాల్పడడం క్షమించరాని విషయం. తెలంగాణ ఏర్పడ్డ తరవాత తొలి ముఖ్యమంత్రిగా తనకు వచ్చిన సీట్లతో సరిపెట్టుకోకుండా ఇతర పార్టీల వారిని కలుపు కున్నారు. ప్రతిపక్షం అన్నదే లేకుండా చేవారు. అందులో తెలంగాణతో సంబంధంలేని వారిని అనేకులను అక్కున చేర్చుకున్నారు. వారికి మంత్రి పదవులు కట్టబెట్టారు. పెద్ద ఎత్తున ఆకర్శక్ పథకాలకు పదను పెట్టారు. బలం 90 దాటింది. తెలంగాణ ఉద్యమంలో అందరికి అందుబాటులో ఉన్న నేతగా ఉన్న కెసి ఆర్ ఎందుకనో సిఎం అయ్యాక అందరితో దూరంగా ఉంటూ వచ్చారు. ఎవరినీ దగ్గరకు రానీయకుంటా ప్రగతి భవన్‌కు మాత్రమే పరిమితం అయ్యారు. తనతో చనువుగా ఉన్న వారిని సైతం గేటుబయటనే పెట్టా రు. ఇలా అవినీతి బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారు. కలుపుకోలు గుణం లేకపోవడం వల్ల వ్యతిరేక శక్తులు సంఘటితమయ్యాయి. ముఖ్యమంత్రి ప్రకటనలకు, అమలుకు పొంతన ఉండటం లేదని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలే నిజమని ఇప్పుడు తేలింది. చీరల పంపిణీ, గొర్రెల పంపిణీ, చేపపిల్లల పంపిణీ అంతా కూడా పందేరంలా సాగడం కూడా ప్రజల్లో వ్యతిరేకతకు కారణం అవుతోంది. ఇవన్నీ ఒక ఎత్తయితే...అనేక పథకాలను ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి తెలంగాణను అప్పులకుప్పగా చేశారు.

# మహువా మొయిత్రా నిజంగా దేశద్రోహానికి పాల్పడ్డాడా?



సిహెచ్ వ ప్రభాకర్ రావు సీయర్ జర్నలిస్ట్, 9391533339

ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్ష నాయకులు, ప్రజా సంఘాల పాత్ర కీలకం. అయితే ఈ రోజుల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రభుత్వంలో పార్టీల కార్యకలాపాలు ప్రతిపక్ష నాయకులను, సామాజిక కార్యకర్తలను అణగదొక్కేలా కొనసాగుతున్నాయి. పార్లమెంటులో అధికార పక్షాన్ని ఇరుకున పెట్టే ప్రశ్నలతో రాష్ట్రాల్లోని విపక్ష సభ్యులు పార్లమెంటుకు, అసెంబ్లీకి రాకుండా అధికార పక్షం చూపుతున్న ఇబ్బంది అంటే అతిశయోక్తి కాదు. మొత్తానికి మహువా మొయిత్ర ను పార్లమెంట్ నుండి బహిష్కరించారు. ఆమె పై ఈడీ, సిబిఐ లాంటి సంస్థలు కూడా కేసులు పెట్టి వేధించడానికి సిద్దం అవుతున్నాయనే వార్తలు వస్తున్నాయి. వచ్చే ఐదు నెలల్లో తనను ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని, దానికి తాను సిద్ధమే అన్నట్లుగా మహువా ప్రకటీయతించారు. మగవారితో స్నేహం చేస్తూ ఆడవాళ్ళని, మగవాళ్ళని కంట్రోల్ చేసి మోడ్రన్‌గా బ్రతకాలని భావించే కొందరు స్వార్థపూరిత పురుషాధిక్య నాయకుల వల్ల రాజకీయాల్లో ఫైర్‌బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్న మహువా మొయిత్ర జీవితం బజారున పడింది కదా! జీవితం? ప్రభుత్వాన్ని విమర్శించడంలో దిట్ట అయిన ఉన్నత విద్యావంతురాలైన ఆమెను టార్గెట్ చేస్తూ.. ఆమె వ్యక్తిగత జీవితాన్ని కూడా బజారులోకి లాగుతున్నారు బీజేపీ బృందం. ఇది మన సంస్కృతి, స్త్రీలను గౌరవించే సనాతన ధర్మమా అని నిజమైన భారతీయులందరూ ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఆమె నిజంగా తప్పు చేస్తే పార్లమెంటు నిబంధనల ప్రకారం ఆమెను దోషిగా నిర్ధారించి శిక్షించాలి. అయితే అంతకు ముందు వారే దేశ రక్షకులమంటూ నిందలు వేయడం శ్రేయస్కరం కాదు.నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కంటే కార్పొరేట్ అధినేతలు, రియల్ ఎస్టేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నాయని విమర్శలున్నాయి. రైతుల రుణమాఫీ కంటే కార్పొరేట్ కంపెనీల రుణమాఫీకే అధిక ప్రాధాన్యం ఇచ్చే ప్రభుత్వాలు కార్పొరేట్ అధినేతల దౌర్జన్యాన్ని ప్రశ్నించిన శాసనసభ్యులను ఏ కారణం చేతనైనా సభ నుంచి బహిష్కరిస్తాయి.

### గౌతమ్ అదానీ-మోడీ సంబంధాలను ప్రశ్నించడం నేరమా?

పార్లమెంట్‌లో గౌతమ్ అదానీ-మోదీ సంబంధాన్ని ప్రశ్నించిన తృణమూల్ కాంగ్రెస్ సభ్యుడు మహువా మొయిత్రా మరియు జార?ండ్‌కు చెందిన బీజేపీ సభ్యుడు నిషికాంత్ దుబే పాల్గొని, తనను ప్రశ్నించడానికి ప్రోత్సహించిన హిరానందానీ గ్రూప్ నుండి డబ్బు తీసుకున్నారని నైతిక హక్కుల కమిటీకి ఫిర్యాదు చేశారు. పార్లమెంటులో అడుగుతున్నారు. దీని ప్రకారం, ఆమె మాజీ స్నేహితుడు, సుప్రీంకోర్టు న్యాయవాది జై అనంత్ దేబరాయ్ ఇచ్చిన అఫిడవిట్ సాక్ష్యంగా జాబితా చేయబడింది. తన విద్యార్హతను వివరించలేని ధూబే.. ఇతరులపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నాడు.దానికి తోడు ఎవ్వరూ అడగకుండానే ముంబైలోని అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యం అధినేత దర్శన్ హీరానందనీ..

### రాజకీయాల్లో మహిళలను ఎందుకు ట్రోల్ చేయాలి?

దుబాయ్ లో తన సామ్రాజ్యాన్ని నిర్మించుకుని వ్యాపారం చేస్తున్న దర్శన్ హీరానందానీ.. ఎన్నో ఖరీదైన బహుమతులు అడిగానని స్వయంగా అఫిడవిట్ విడుదల చేశాడు. మరియు పార్లమెంటులో అదానీ-మోడీ సంబంధాల గురించి మాట్లాడటానికి డబ్బు. అంతే కాకుండా, ప్రశ్నలు అడగడానికి పార్లమెంటు వెబ్‌సైట్‌ను యాక్సెస్ చేయడానికి ఆమె తన ఐడి పాస్‌వర్డ్‌ను కూడా ఇచ్చింది మరియు ఆమె చాలా మంది రాజకీయ నాయకులు మరియు ఇతర పార్టీల ఎంపీలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం.వీటన్నింటికీ అసలు కారణం మోడీ-అధాన్ సంబంధాలపై ఆమె బహిరంగంగా ప్రశ్నించడం మరియు నకిలీ విద్యార్హతలపై నిషికాంత్ ధుబే చేసిన విమర్శ. నిషికాంత్ ధుబే ప్రతిపక్ష సభ్యులను అనుచితంగా విమర్శించడమే కాకుండా రాహుల్ గాంధీతో సహా పలువురిపై అనేక ఆరోపణలు చేస్తూ పార్లమెంటులో మోడీని సమర్థించే ప్రయత్నం చేస్తున్నారు.

### నిషికాంత్ ధుబే స్వయంగా కార్పొరేట్ లాబీయిస్టునా?

నిషికాంత్ ధుబే కూడా కార్పొరేట్ లాబీయిస్ట్ అని, పార్లమెంటులో కూడా చాలా మంది కార్పొరేట్ అధినేతలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కార్పొరేట్ సంస్థలతో టై-అప్‌లు పెట్టుకోవడం ఈ రోజుల్లో సర్వసాధారణంగా మారింది. ప్రభుత్వాధినేతలు, కార్పొరేట్ అధిపతులతో సత్సంబంధాలు నెలకొల్పడం తప్పుకాదు.పార్లమెంటులో ప్రశ్నలు అడగడానికి ఇతరుల నుంచి డబ్బులు తీసుకోవడం సిగ్గుచేటు. ఇంతకు ముందు 2005లో ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొన్న 11 మంది సభ్యుల సభ్యత్వం, వారి సభ్యత్వం రద్దు చేయబడింది. నిజంగా మహువా మొయిత్రా హీరానందానీ కంపెనీల నుండి అతను ప్రారంభించిన ప్రహసనాల కోసం డబ్బు తీసుకున్నట్లయితే, అది నిజంగా నేరమే. ఆమె సభ్యత్వాన్ని తొలగించడమే న్యాయం. అయితే ఆమె మాజీ స్నేహితుడు జై అనంత్, కార్పొరేట్ అసోసియేట్ దర్శన్ హీరానందానీ చేసిన ఆరోపణలు, ఆమె వ్యక్తిగత జీవితంపై వచ్చిన ఆరోపణలు, ఆమె గత జీవితంలోని విడుదల చేసిన ఫోటోలు నిజాన్ని నిర్ధారించకుండా ఆమెను దోషిగా నిర్ధారించిన వర్గాలు అనైతికమైనవి. మహిళలను గౌరవిస్తానని చెప్పుకునే బీజేపీ నేతలు ఆమె వ్యక్తిగత జీవితంపై ఏ మేరకు విమర్శలు చేస్తున్నారో ఆలోచించాలి.

### రాజకీయ మహిళలు నైతిక పరీక్ష నిర్వహిస్తారా?

రాజకీయాల్లోకి రావాలంటే మహిళలు చాలా ఆలోచిస్తారు. పురుషాధిక్యతతో స్త్రీలను చిన్నచూపు చూడడమే కాకుండా వారిని అన్ని విధాలా అణగదొక్కాలని, వారి వ్యక్తిత్వాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొన్ని సమూహాలు పురుషులతో పాటు మహిళల ఎదుగుదలను నిరసించాయి, మహిళలు ముందుకు రాకుండా నిరోధించే వారి సామర్థ్యాన్ని అనుమానించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెబుతున్న బీజేపీ నేతలు ప్రచారానికి వెనుకాడకుండా మహువా మొయిత్రిపై వచ్చిన ఆరోపణలపై ఆత్మవిమర్శ చేసుకోవాలి. నైతికత, హిందూ సంప్రదాయాలు, మహిళల ఔన్నత్యం గురించి ప్రవచించే వారు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న మహిళా పార్లమెంటు సభ్యురాలు, ఆమె గత జీవిత ఫోటోలు, ప్రవర్తనా విధానాలు, ఆమె ఆహారం, పానీయాలు మరియు పచ్చబొట్లు గురించి విమర్శించడం అవసరమా అని తమను తాము ప్రశ్నించుకోవాలి.

అంతర్జాతీయ ఆర్థిక సంస్థల్లో పనిచేసి, రాజకీయాల్లోకి ప్రవేశించిన మహువా, %జీ% మోర్గాన్ వైస్ ప్రెసిడెంట్‌గా మోడీ ప్రభుత్వం మరియు అదానీ వ్యాపార సామ్రాజ్యాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక ప్రశ్నలను లేవనెత్తారు. విదేశాల్లో ఎక్కువ కాలం ఉండడం వల్ల ఆమె జీవనశైలి అక్కడి సంప్రదాయాలకు అనుగుణంగా ఉంటుంది. ఆమెను అభిశంసించే స్థాయికి కూడా ఆమె పార్లమెంటు సభ్యురాలికి అనర్హురాలని, వ్యాపార ప్రముఖుల జీవనశైలికి అనుగుణంగా ఉన్న ఆమె జీవనశైలిని కించపరుస్తూ, ఆమె అసభ్యపదజాలాన్ని కూడా బీజేపీ ట్రోల్ లాబీ ప్రచారం చేస్తోంది.

### జిల్లేడు స్నేహితుడు ఎలా మోసం చేశాడు?

బీజేపీ మద్దతుదారులు, ఆమె మాజీ స్నేహితులు జై అనంత్ మరియు దర్శన్ హీరానందానీ చేసిన ఆరోపణలన్నింటినీ మహువా మొయిత్రా ఖండించారు మరియు -ఇండియా టుడే- టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో నిజాయితీగా బయటకు వచ్చారు. ఆమె పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిందంటే మహువాకు జిలేబీడ్ గా ఉన్న జై అనంత్ కేసు మారకూడదు. ఆయన లేని సమయంలో తీసిన ఫోటోలను బయటపెట్టడం ఆయన విజ్ఞతకే వదిలేయాలి. ఎక్కడో ఉన్నత కుటుంబాలకు చెందిన మహిళలు, విదేశాల్లోని మహిళలు మందు తాగడం, పొట్టి దుస్తులు ధరించడం నేరంగా పరిగణిస్తున్నారు. మరి ఆమెపై ఈ వివక్ష ఎందుకు? ఉన్నత సమాజంలో, ధనవంతుల ఇళ్ళలో స్త్రీలు చీకటిగా లేకపోయినా, చాలామంది ఇలాగే ఉంటారు, కాదా?

### నేను డబ్బు తీసుకుంటే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాను- మహువా

ఓ టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తనతో సహా ఇతరులకు పార్లమెంటు లాగిన్ వివరాలు ఇవ్వకూడదనే నిబంధన లేదని, చాలా మంది లాగిన్ ఐడీలు వారి సహాయకులు మరియు టీమ్ సభ్యుల వద్ద ఉన్నాయని, వారు పార్లమెంటు సైట్‌లో ప్రశ్నలను పోస్ట్ చేసిన తర్వాత, %ూ% ఆమోదం కోసం అతని వద్దకు వస్తుంది మరియు అతను వాటిని ఆమోదించాడు. దేశం మొత్తం ఏం జరుగుతోందో అర్థం చేసుకోవడానికి ఒక వ్యక్తి తనకు అనుకూలమైన కొద్ది మంది సహాయం తీసుకోవడం తప్పా అని ఆమె ప్రశ్నిస్తున్నారు.

రాహుల్ గాంధీతో, ఇతర ప్రతిపక్ష సభ్యులతో, విదేశీ, స్వదేశీ జర్నలిస్టులతో స్నేహం చేయనందుకు ఆమె క్షమించాలి. అమెరికా, ఇంగ్లండ్‌లోని ఆర్థిక సంస్థల్లో, ముఖ్యంగా ఆర్థిక వ్యవహారాల్లో పనిచేసిన మహువా.. అమెరికాలోని ఫైనాన్షియల్ టైమ్స్, వాషింగ్టన్ పోస్ట్, బీబీసీ ప్రతినిధులతో కలిసి చేసిన నేరంగా







ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. %ఖ దేశంలోని ఇతర జర్నలిస్టులతో కూడా.

### దర్శనాన్ని ప్రశ్నించాలి

దర్శన్ హీరానందనీ తనతో పాటు నైతిక హక్కుల కమిటీ ముందు హాజరు కావాలని, కమిటీ ముందు తనను ప్రశ్నించే అవకాశం ఇవ్వాలని మహువా కోరుతున్నారు. స్నేహితురాలిగా దర్శన్ దగ్గర స్కార్ఫ్, లిప్ స్టిక్ లాంటి కాస్మోటిక్స్ తీసుకున్న మాట నిజమే కానీ.. అతని దగ్గర డబ్బులు తీసుకున్నట్లు నిరూపించుకోవాలనుకున్నది నిజం కాదా? నిజాయితీగా ఆలోచించండి. ఆమె దోషి అని తేలితే శిక్ష తప్పదు. కానీ తప్పు రుజువు కాక ముందే శిక్షించడం, శిక్షించడం సంప్రదాయం కాదు. అదీ మహిళలను గౌరవిస్తామని చెప్పుకునే బీజేపీ నేతలకు.

### చేసిన ఆరోపణలను రుజువు చేసే బాధ్యత ఎవరిది?

నిషికాంత్ ధుబే ఆరోపణలు చేయడంలో తప్పు లేకపోవచ్చు. అయితే మహువా మాజీ స్నేహితురాలు లేదా ప్రేమికుడు తనపై ఎందుకు ఇంత పక్షపాతంగా ప్రవర్తిస్తున్నారని, అలాగే దర్శన్ హీరానందనీ ఎందుకు ప్రమేయం ఉన్నారో, ఖరీదైన బహుమతులు ఇచ్చాడని, ఆమె ఉంటున్న ఇంటికి కూడా మరమ్మతులు చేయించాడని అఫిడవిట్‌లో పేర్కొన్నాడు. . ధర్శన్ హీరానందని మహువా నుండి ఖరీదయిన కానుకలను ఏం ఆశించాడో కూడా చెప్పాలి. గౌతమ్ అదానీ, హీరానందానీ సంస్థల మధ్య వ్యాపార పోటీలో లాభాన్ని ఆశించి బహుమతులు, నగదు ఇవ్వడం కూడా అవినీతి చట్టాల ప్రకారం నేరమే. అతను శిక్షార్హుడు కూడా. అన్నీ తెలిసి ఈ ఆరోపణలు ఎందుకు?మహువా తన ఇంటర్వ్యూలో ఇంకో విషయం కూడా చెప్పాడు. మరో ఇద్దరు పార్లమెంటు సభ్యులు ఆధార్‌ను సరిచేయడానికి రాయబార కార్యాలయానికి నాయకత్వం వహించారని చెప్పారు. ఇద్దరు పార్లమెంటు సభ్యుల పేర్లను పేర్కొనే బాధ్యత కూడా ఆమెదే. అలాగే గత వారం ఆమె మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల వరకు మౌనంగా ఉండి, మోడీ-అధాన్ సమస్యను విమర్శించకుండా ఉంటే, అన్ని సమస్యలు పరిష్కరించబడతాయి మరియు ఎన్నికల తర్వాత పరిస్థితి పరిష్కరించబడుతుంది.రాయబార కార్యాలయాన్ని కోరింది. తాత్కాలిక సంధి. ఈ రాయబారులు ఎవరనే విషయంపై కూడా విచారణ జరగాలి.

### మహువా ఉక్కిరిబిక్కిరి కావడానికి ముందు ఆమె ప్రశ్నల్లోని నిజాన్ని గుర్తించాలి

మహువా అడిగిన 60కి పైగా ప్రశ్నల్లో 50 ప్రశ్నలు అదానీ-మోడీ సంబంధాలపైనే ఉన్నాయి. ఆ ప్రశ్నలకు సంబంధించిన వివరాలను పార్లమెంటులో మోదీ చెప్పలేదు. తమ బంధం గురించి మౌనంగా ఉంటున్నారు. ఈ సంబంధాలను ప్రశ్నించిన రాహుల్ గాంధీ తన సభ్యత్వాన్ని కోల్పోయారు. ఆప్ సభ్యుడు సంజయ్ సింగ్ జైలు పాలయ్యారు. ఇప్పుడు మహువా మొయిత్రా వంతు వచ్చినట్లు తెలుస్తోంది. ఆమె ప్రశ్నల్లోని సారాంశాన్ని పక్కన పెట్టి ఆమె నోరు మూయించే ప్రయత్నాన్ని ప్రభుత్వం ఆపాలని ప్రజాస్వామ్యవాదులు కోరుతున్నారు. బీజేపీ నేతలు ప్రజాస్వామ్య ద్రోహులని ఆరోపించారు. వారు ప్రజాస్వామ్యం కంటే నిరంకుశత్వాన్ని ఇష్టపడతారు. అయితే వారు అధికారంలోకి రావడానికి కారణం ఈ ప్రజాస్వామ్యమే అని మరచిపోకూడదు.

# పెన్ను గన్నులతో పోరాడిన యోధుడు రావెళ్ళ వెంకట రామారావు



(రామ కిష్టయ్య సంగన భట్ల) 94405 95494

## డిసెంబర్ 10... రావెళ్ళ వర్ధంతి

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేక పోరాటంలో పాల్గొన్న ఎందరో పోరాట యోధులు, త్యాగ ధనులు ఎన్నో పోరాట పంథాలను ఎన్నుకున్నారు. అలాంటి వారిలో రావెళ్ళ వెంకట రామారావు ఎన్నదగిన యోధుడు. తన పెన్ను, గన్ను ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని, పోరాట స్ఫూర్తిని కల్పించి ఎందరికో మార్గ నిర్దేశనం చేశాడు. ఆయన తొలితరం కవి. సాయుధ దళ కమాండర్. రావెళ్ళ వెంకట రామారావు (జనవరి 31, 1927 – డిసెంబర్ 10, 2013) తెలంగాణ గర్వించ తగిన సాయుధ పోరాట యోధుడు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించడంతో పాటు, తన రచనలు, పాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచాడు.అయన ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గోకినేపల్లిలో 1927, జనవరి 31 న రైతు కుంటుంబంలో లక్ష్మయ్య, సుబ్బమ్మ దంపతులకు జన్మించాడు. భూమి కోసం, భుక్తి కోసం, నిజాం రాచరిక పాలనకు చరమగీతం పాడేందుకు, నైజాం దమన కాండ అంతం కోసం తుపాకి పట్టి దళ కమాండర్‌గా ముందుకు దూసుకు వెళ్ళాడు. విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీ పట్ల ఆకర్షితుడై, రావెళ్ల 1944 లో ఆంధ్ర మహాసభలో చేరాడు. 1947 ప్రాంతంలో “నవభారత”, “స్వతంత్ర భారత” పత్రికలలో నైజాంపాలనను విమర్శిస్తూ అభ్యుదయ జానపద శైలిలో రచనలకు శ్రీకారం చుట్టాడు. తెలంగాణ సాయుధ పోరాటం సమయంలో “తొలిదశ కమాండర్”గా పెన్నూ గన్నూ చేతబట్టి బరిలోకి దూకి పీడిత ప్రజల పక్షాన నిలిచి పోరాడాడు. రహస్య జీవితం గడుపుతూ పోరాట ఉద్యమం నిర్వహించాడు. 1948 అక్టోబర్ నుంచి 1952 డిసెంబర్ వరకు గుల్బర్గా, ఔరంగాబాద్, బీడ్, ఢిల్లీ, ఖమ్మం తదితర జైళ్లలో గడిపి...జైళ్లలో దుస్థితిని మార్చాలని 16 రోజులు నిరాహార దీక్ష చేపట్టడం ద్వారా చదవడం, రాయడం సౌకర్యాన్ని సాధించాడు. ఢిల్లీ కేంద్ర కారాగారంలో ప్రముఖ కమ్యూనిస్టు నేత ఇంద్రజిత్ గుప్తా, మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి దశరథదేవ్, కే ఎన్ సింగ్, బర్దన్, కెప్టెన్ మహ్మద్ తదితరులు రావెళ్లకు సహచరులుగా ఉన్నారు. 1952 డిసెంబర్ 8వ తేదీన ఆయన జైలు నుంచి విడుదల అయ్యాడు. నేలకొండపల్లి మండలం బోదుల బండలో క్యాంపు నిర్వహణ సమయాన ఓ సైనికుడు జరిపిన కాల్పుల్లో ఒక తూటా రావెళ్ల శరీరంలోకి దూసు కెళ్లింది. అయినప్పటికీ శక్తినంతటినీ కూడగట్టుకుని ఆయన కాల్పులు సాగించి, సైనికులను పలాయనం చిత్త గించేలా చేశాడు. “జయశ్రీ” అనే కలం పేరుతో 1947లో తన రచనా వ్యాసంగాన్ని ప్రారంభించి, తర్వాత... పురాతన్, క్రిషిక్, తెలంగాణ్యుడు, ఆర్.వి.ఆర్. పేరుతో ఎన్నో రచనలు చేశాడు. తన ఇంటినే ఓ కవితా కుటీరంగా మలుచు కున్నడు. ఆతరువాత గోకినేపల్లి కవిత కుటీరంలో నిరాడంబర జీవితం గడుపుతూ రచనలు సాగించాడు. రావెళ్ల పద్యరచనతో పాటు అనేక వచన రచనలు కూడా చేశాడు. తెలుగు, ఉర్దూల్లో అద్భుతంగా రాయడంతో పాటు అనర్గళంగా మాట్లాడే వాడు. దాశరథి, ఆరుద్ర, శ్రీశ్రీ తదితర ప్రముఖుల సహచరుడు. రావెళ్ల కవితా ఖండికల్లో పల్లెభారతి, జీవనరాగం, అనలతల్పం, రాగజ్యోతులు, చైతన్య స్రవంతి తదితరాలు ఆయన పేరెన్నిక గన్న రచనలు. “మధుర కవి”, “కర్షక కవి” అనే బిరుదులను పొందాడు. అలాగే “గురజాడ సాహితీ అవార్డు”, “దాశరథీ సాహితీ పురస్కారం”, “జాషువా సాహితీ అవార్డు”లను అందుకున్నాడు.

“కదనాన శత్రువుల కుత్తుకలనవలీల
నుత్తరించిన బలోన్మత్తులేలిన భూమి వీరులకు కాణాచిరా..
తెలంగాణ ధీరులకు మొగసాలరా...
భూగర్భమున నిధులు.. పొంగిపొరెడి నదులు
శృంగార వనతతులు.. బంగారముల పంట
నా తల్లి తెలంగాణరా.. వెలలేని నందనోద్యానమ్మురా...
కలుపు మొక్కలు ఏరేస్తేనే చేనుకు బలం..రజాకార్లను తరిమేస్తే
తెలంగాణకు వరం”...అంటూ తెలంగాణ వీరులకు కాణాచిగా,

తరగని నిధులు, నదులతో రత్నగర్భగా ఉన్న స్థితిని, రజాకార్లను తరిమే యాల్సిన అవసరాన్ని పరమాద్భుతంగా కవిత్వీకరించాడు. 2013, డిసెంబర్ 10 న గ్రామీణ ప్రాంతంలో జీవించిన గొప్ప ప్రజా కవి, గోకినపల్లి లోని తన స్వగృహంలో తుదశ్వాస వదిలాడు.



# ప్రతిష్ఠాపనకు ముస్తాబవుతున్న వెంకటేశ్వర స్వామి ఆలయం



కొడిమ్యాల డిసెంబర్ 09 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రారంభానికి ముస్తాబవుతున్నది. డిసెంబర్ 13 నుండి 17 వరకు వివిధ కార్యమాలు, ఆలయ ప్రతిష్ట మహెూచ్చవ ఉంటుందని, ఆనంతరం ప్రతిరోజూ అన్నదానం కార్యక్రమం జరుగుతుందనీ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పూజారి నాగరాజు రమేశ్ శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలు



గొల్లపల్లి డిసెంబర్ 09 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో అధికారంలోకి తీసుకువచ్చిన తెలంగాణ ప్రజానీకానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి, సోనియమ్మకు 77వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కటారి చంద్రశేఖర రావు. గొల్లపల్లి మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్, జిల్లా నాయకులు కటారి చంద్రశేఖర రావు సమక్షంలో సోనియమ్మ 77వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కటారి చంద్రశేఖర రావు మాట్లాడుతూ.... తెలంగాణ తల్లి సోనియా మీ గాంధీ రుణం తీర్చుకున్న తెలంగాణ ప్రజలకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేసి లక్ష్మణ్ కుమార్ గెలుపుకై కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ధర్మపురి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల్లో ఈ రోజున సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మధ్యాహ్నం రెండు గంటల నుండి తెలంగాణ వ్యాప్తంగా మహిళలు ఎక్కడికి వెళ్లినా కూడా పూర్తిగా ఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని కూడా 10 లక్షల వరకు ఉపయోగించుకునే విధంగా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేచేశారు. ఈ కార్యక్రమంలో మాజి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేకర్ రావు, నాయకులు భీమా సంతోష్, అరవింద్ గౌడ్, సర్పంచ్ లు చిర్ర గంగధర్ సరసాని తిరుపతి రెడ్డి, పురంశెట్టి వెంకటేష్ పద్మ, ఎంపీటీసీ లంబ లక్ష్మణ్, ధనవ్వ, గొల్లపల్లి పట్టణ అధ్యక్షుడు నేరెల్ల మహేష్, యూత్ మండల అధ్యక్షులు ఒరగంటి తిరుపతి, ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డ్ సభ్యులు గురజాలబుచ్చిరెడ్డి, యూత్ మండల ఉపాధ్యక్షులు ఓర్సు విజయ్ సీనియర్ నాయకులు ఆవుల ప్రవీణ్, రాజేశ్వర్, కొక్కుల జలెందర్,రంగు శ్రీనివాస్ గౌడ్, ఎనగందుల తిరుపతి, కచ్చ మల్లయ్య, చిర్ర దిలీప్, గంగాధర్, విక్రమ్, వినోద్, నవీన్, రమేష్ రెడ్డి, పస్తాం నారాయణ, క్యాస గంగధర్, సాన కొమురయ్య, కోట శేఖర్, కాంగ్రెస్ కుంటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంకు రూ. 50,116 విరాళం అందజేత



కొడిమ్యాల డిసెంబర్ 09 (ప్రజామంటలు): కొడిమ్యాల మండల కేంద్రములోని పునర్మిర్మాణం జరుగుచున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయమునకు ఆలయ కమిటీ సభ్యులు రాచర్ల శ్రీనివాస్-స్వరూపారాణి కుమారుడు సాయి తేజ కుటుంబ సభ్యులు రాజ పోషకులుగా రూ. 50,116 లు అందజేశారు. ధనరూపేనా సహకరించిన దాతలకు ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ స్వామి మంగళశాసనములు అందజేయడం జరిగింది. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతల కుటుంబానికి గ్రామస్తుల తరుపున, భక్తుల తరుపున, నిర్మాణ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# ఆరు గ్యారంటీలలో ప్రతీ గ్యారంటీ అమలు పరుస్తాం

## సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా

## ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం

## బీపీఎల్ కుటుంబాలకు రూ.10 లక్షల వరకు

## ఆరోగ్య బీమా అమలు




హుస్నాబాద్ డిసెంబర్ 09 ( ప్రజామంటలు): ఆరు గ్యారంటీలలో భాగంగా మొదటి గ్యారంటీ అయిన మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ' మరియు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా బీపీఎల్ కుటుంబాలకు రూ. 10 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించే కార్యక్రమాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ఇతర మంత్రులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గం లోని స్థానిక బస్ స్టేషన్ లో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కాంగ్రెస్ నాయకులు స్థానిక హుస్నాబాద్ బస్ డిపో మేనేజర్ వెంకటేశ్వర్లుతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మకమైన నిర్ణయాలలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు బస్సు సౌకర్యం, మరియు 10 లక్షల ఉచిత రాజీవ్ ఆరోగ్య భీమా పథకం ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా 6 గ్యారంటీలలో రెండు గ్యారెంటీలు ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే అమల్లో తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు ఇకనుండి పరిపాలన వ్యవస్థ ప్రజావ్యవస్థగా మారి ప్రజలలో నాయకులు ఉండి సమస్యలను తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేయడానికి దోహదం చేస్తారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల అనుసారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు భూక్య సరోజన, చిత్తారి పద్మ, నియోజకవర్గ నాయకులు చిత్తారి రవీందర్, కేడం లింగమూర్తి, ఆక్కు శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బంక చందు, గిరిజన నాయకులు తిరుపతి నాయక్, రమేష్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెండు గ్యారెంటిల అమలు ప్రారంభం

## మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు ఆర్టిసిలో

## ఎక్స్ ప్రెస్, పల్లె వెలుగు బస్సులో ఉచిత ప్రయాణం

## త్వరలో మహిళలకు స్మార్ట్ కార్డుల పంపిణీ

## రాజీవ్ ఆరోగ్యశ్రీ లబ్ది పరిమితి 10 లక్షల రూపాయలకు పెంపు

## మహాలక్ష్మి, చేయూత పథకాలను ప్రారంభించిన కలెక్టర్ భవేష్ మిశ్రా





భూపాలపల్లి ప్రతినిధి డిసెంబర్ 09 (ప్రజామంటలు): నూతన ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులలో రెండు గ్యారెంటి పథకాల అమలు ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా భూపాలపల్లి లోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన మహాలక్ష్మి, రాజీవ్ ఆరో గ్యశ్రీ పథకాల ప్రారంభోత్సవ కార్యక్ర మంలో ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నుకోబడిన ప్రభుత్వం 2 కొత్త పథకాలను ప్రజల కోసం ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింద ని, రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకైనా మహిళలు, ట్రాన్స్ జెండర్ లు ఆర్టిసి లోని పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద వయసుతో నిమిత్తం లేకుండా మహిళ లందరికి ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని, త్వరలో మహిళలకు మహాలక్ష్మి స్మార్ట్ కార్డులను అందించడం జరుగుతుందని, అప్పటి వరకు బస్సు లలో మహిళలకు జిరో రూపాయల టికెట్లు అందిస్తామని అన్నారు. మహి ళలు వారి దగ్గర ఉన్న ప్రభుత్వ గుర్తింపు కార్డు బస్సులో చూపించి ఉచిత ప్రయాణం చేయవచ్చని అన్నారు. చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద 1600 రకాల రోగాలకు 1300 ఎంపాన ల్మెంట్ ఉన్న ఆస్పత్రులలో చికిత్స అం దించడం జరుగుతుందని, ఈ రోజు నుండి 10 లక్షల వరకు నగదు రహిత చికిత్స ప్రజలకు అందుబాటులోకి వ స్తుందని కలెక్టర్ అన్నారు. అనంతరం మహాలక్ష్మి పథకం చేయూథ పథకానికి సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవి ష్కరించారు. మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి బస్ లో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో అసి స్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మధుసూ దన్,ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మి నారాయణ, జడ్పిటిసిలు, ఎంపీపీలు ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, మహిళా అధికారులు సిబ్బంది వివిధ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు





భూపాలపల్లి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09 (ప్రజామంటలు): కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నాయకులు కేక్ లు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. సోనియా చిత్ర పఠాలకు పాలాభిషేకాలు నిర్వహించారు. ఆసుపత్రుల్లో రోగులకు పలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ అయిన ప్రత్యేక రాష్ట్ర కలను నెరవేర్చిన ఘనత సోనియమ్మదని కొనియాడారు. ఆమెకు తెలంగాణ సమాజం ఋణపడి ఉందన్నారు.

### భూపాలపల్లి లో.....

జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు కేక్ కట్ చేశారు. కంగ్రెస్ నాయకుడు దేవన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### మహాదేవపూర్ లో.....

మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. సోనియా చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విలాస్ రావ్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు రాజబాబు, అశోక్, లేతకారి రాజబాబు, మెంగాని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో వాలాలను ప్రభుత్వమే ఆదుకోవాలి

## ఆర్టీసీలో మహిళలకు ఉచిత పథకంతో

## ఆందోళనలో ఆటో డ్రైవర్లు

## రోజువారి చిట్టీలు, ఆటోల ఈఎంఐ చెల్లించేదేలా?

## ఆటో ద్వారా వచ్చే చిరు సంపాదనే కుటుంబ జీవనం

## అంతర్మదనంలో ఆటో డ్రైవరన్న

## ఆటో డ్రైవర్లకు ఉపాధి చూపించాలి

( కాశిరెడ్డి ఆదిరెడ్డి, ప్రజామంటలు రిపోర్టర్, ప్రత్యేక కథనం)





భీమదేవరపల్లి డిసెంబర్ 09 (ప్రజామంటలు): ఆటో డ్రైవర్లకు ఉన్న కష్టాలే కాకుండా మరో కష్టం మీద పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా లోకానికీ ఆర్టిసీ బస్సులో ఉచిత ప్రయాణం మంచి కార్యక్రమమే కానీ ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న ఆటో కార్మికులకు ఏదైనా ఉపాధి చూపించాలి. ఫ్రీ బస్సులు ఏర్పాటు చేస్తున్న తరుణంలో ఆటో డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే ఏళ్ల తరబడి ఆటోయే తమ జీవన ఆధారంగా బ్రతికిన ఆటో కార్మికుల ఉనికి నేడు ప్రశ్నార్థకం కానుంది. ఎందరో ఆటో కార్మికులు పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే కావడం, ఇప్పటికిప్పుడే వేరే ఉపాధి మార్గాన్ని ఎంచుకోని దీనస్థితి. పిల్లల చదువులు, కుటుంబ ఖర్చులు, చాలీచాలని సంపాదనతో గడ్డు పరిస్థితులలో ఆటో డ్రైవర్ల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. వాస్తవానికి ఆటోలలో ఎక్కువగా ప్రయాణించేది విద్యార్థులు మహిళలే అధికం. పురుషులు ఎక్కువ శాతం బైకులు, మోటారు సైకిళ్ళు లాంటి వివిధ ప్రయాణ సాధనాలలో వెళ్లడం పరిపాటి. నేటి కాంగ్రెస్ పార్టీ నిర్ణయంతో మహిళలు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం చేయనున్నారు. ప్రజలు ఆటోలో ప్రయాణం చేయడానికి ఇష్టపడరు. ప్రతి మండల కేంద్రంలో వందల సంఖ్యలో ఆటో డ్రైవర్లు ఆటోలతో ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుత పరిస్థితులలో వారి ఆటోలు నడవడం కష్టమే, వారికీ రాష్ట్ర ప్రభుత్వం దయచేసి ఉపాధి కలిపించాలని, నిరుపేద కుటుంబలకు అండగా ఉండాలని వారి విజ్ఞప్తి. ఎన్నో సంవత్సరాలనుండి ఆటో నడపగా వచ్చిన ఆదాయంలో సర్దుకొని, దినసరి చిట్టీలు, ఈఎంఐలు కట్టుకుంటూ వారి కుటుంబాలను పోషించు కుంటున్న ఆటో అన్నకు ఇప్పుడు దిక్కెవరు? ఇక నుండి మహిళలు ఉచితంగా ప్రయాణం బస్సు లోనే చేస్తారు కాబట్టి వీరి భవిష్యత్తు ప్రశ్నర్థకంగా మారింది.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




జమ్మికుంట డిసెంబర్ 09 (ప్రజామంటలు): సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని జమ్మికుంట స్థానిక గాంధీ చౌరస్తా వద్ద జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. అనంతరం జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మేటి సమ్మిరెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో భాగంగా రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నామని తెలంగాణలోని ఆడపడు చులందరికీ ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం చేపట్టిందని అదేవిధంగా ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుండి పది లక్షల వరకు పెంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కసుబోసుల వెంకన్న, సుంకరి రమేష్, పొనగంటి మల్లయ్య, గూడెపు సారంగపాణి సలీం పాషా, చిన్నింటి, నాగేంద్ర రాకేష్, పర్లపెల్లి, నాగరాజు, అయోధ్య గౌడ్, ముద్దమల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి ఎమ్మెల్యేపై అభిమానం చాటుకున్న ఓ నిరుపేద వికలాంగుడు



వేములవాడ డిసెంబర్ 09 (ప్రజామంటలు): చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రమాణ స్వీకారం సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో వికలాంగుడు ఓడెల నరేష్ వికలాంగులకు, కళ్ళు లేని వాళ్లకు మేడిపల్లి సత్యం అన్న మీద ప్రేమ అభిమానంతో పులిహెూర ప్యాకెట్లు పంపిణీ చేసి తన గొప్ప మనసును చాటుకున్నాడు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ నుండి ఎదురుచూస్తున్న కల ఇప్పుడు నెరవేరిందని అన్నారు. తనది కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద, మధ్యతరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడను అని, కుటుంబ పరిస్థితి కూడా రోజురోజుకు కష్టంగా మారిందని అన్నాడు. తల్లిదండ్రులు వృద్ధులు, పనిచేయని స్థితిలో ఉన్నప్పటికీ సత్యమన్న మీద ప్రేమ అభిమానంతో శనివారం వేములవాడ రాజన్న ఆలయంలో పులిహెూర ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.



జగిత్యాల చింతకుంట చెరువు సమీపంలోని శ్రీ సూర్యనారాయణ, ధనలక్ష్మి సమేత శ్రీ ధన్వంతరీ దేవాలయేములో గత ఆదివారము ప్రారంభమైన శ్రీ విష్ణు చరిత్ర పారాయణ సాప్తాహం ఈ రోజుతో ముగిసింది. ఉదయం కలశ ఉద్వాసన, పూజ, భక్తులు కళాశాలతో ప్రదక్షిణలు చేసి తీర్ద ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డా. రాజన్న, పాల్తేపు శేకర్, గట్టు రాజేందర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, డా. ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (09-12)_times of varha main (13-2).qxd 12/10/2023 6:14 AM Page 5



# తెలంగాణ ఆడపడుచులందరికీ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం

**ముల్కనూరులో ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు**

**తెలంగాణలో ప్రతి ఆడపడుచు మహాలక్ష్మి హామీ అమలు**

**వయసుతో సంబంధం లేకుండా ఉచిత ప్రయాణం**



**భీమదేవరపల్లి డిసెంబర్ 09 (ప్రజామంటలు):** తెలంగాణలో ప్రతి ఆడపడుచుకు మహాలక్ష్మి పథకాన్ని అమలు చేశామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మండలంలోని ముల్కనూర్, కొత్తకొండ గ్రామాల్లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ హామీ ఇచ్చాం అమలు చేశాం, కాంగ్రెస్ మాట అంటే మాటే, ప్రజల పక్షాన ఉండేది కాంగ్రెస్సేనని అన్నారు. వయసుతో సంబంధం లేకుండా, ఉచిత ప్రయాణం పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, సిటీ మెట్రో బస్సులో తెలంగాణ పరిధి వరకు మహిళలకు ఉచితం అని అన్నారు. ట్రాన్స్‌జెండర్స్‌కు కూడా ఈ ఉచిత ప్రయాణం వర్తిస్తుందని అన్నారు. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి ప్రయాణించవచ్చునని అన్నారు. సోనియమ్మ జన్మదినం సందర్భంగా శనివారం మధ్యాహ్నం నుండి తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, కేతిరి లక్ష్మారెడ్డి, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, పిడిశెట్టి కనకయ్య, కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, కొలుకూరి రాజు, ఆధర్ రవి, గుర్రాల మహేందర్రెడ్డి, గుర్రాల భాస్కర్ రెడ్డి, చంటయ్యపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కంతుల నరేందర్, గుర్రాల తిరుపతిరెడ్డి, దామోదర్ రెడ్డి, రాజు, మా రెడ్డి తిరుపతిరెడ్డి, మహేందర్ రెడ్డి, గుంటి సదానందం, కర్ణకంటి శీను, భూక్య రవి, ముప్పు నవీన్ , ఉప్పుల కుమారస్వామి, కంకల సమ్మయ్య, సిద్ధమల్ల వెంకటేష్, పూదరి రవీందర్, వణేష్, సిద్ధమల్ల మొండయ్య, రాజమౌళి, అశోక్, పిడిశెట్టి శ్రీనివాస్, ముహమ్మద్ పాషా, జోడుముంతల వెంకటస్వామి, కొత్తకొండ ఉపసర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ, చింతరాజు, కోతి రవి, కొంగోడ సమ్మయ్య, గూటం బాబు, మహిళ మండల అధ్యక్షులు చిదురాల స్వరూప, నాయకులు మాచర్ల సదానందం, బొల్లంపల్లి రాజు, మార్పాటి శ్రీనివాస్ రెడ్డి, పచ్చునూరి కరుణాకర్, డబ్బా శంకర్, తాళ్లపల్లి సదానందం, ప్రభాకర్, దండ పెల్లి కమలాకర్,మ్యాక స్వామి, అంబాల రాజు, మాడుగుల చింటూ, నాగరాజు, కత్తుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండో రోజునే ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం

**ఘనంగా మహాలక్ష్మి పథకం ప్రారంభం**

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు**



**సైదాపూర్ డిసెంబర్ 09 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందంటే కచ్చితంగా అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం ఏఐసిసి మాజీ అధ్యక్షులు సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలలో మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని అమలు చేసింది. ఈ కార్యక్రమాన్ని హుజూరాబాద్ బస్టాండ్లో ఆర్టీసీ డీపో మేనేజర్ అర్పిత, ఎక్సైజ్ సిఐ దుర్గాభవానీలతో కలిసి వొడితల ప్రణవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిందంటే కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆలేటి సుశీల, పలు మండలాల అధ్యక్షులు కొల్లూరి కిరణ్. రాజేశ్వరరావు, శ్యామ్ సుందర్ రెడ్డి, చరణ్ పటేల్, పలు పట్టణాల మహిళా అధ్యక్షురాళ్లు యేముల పుష్పలత, పూదరి రేణుక, రజిత పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు, సీనియర్ నాయకులు సాహెబ్ హుస్సేన్, మైనారిటీ సెల్ అధ్యక్షులు అప్సర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లూరి రాహుల్, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మానసిక విజ్ఞానంకోసం విద్యార్థుల విహారయాత్ర

**లోటస్ పాండ్ స్కూల్ యాజమాన్యం**



**జమ్మికుంట డిసెంబర్ 09 (ప్రజామంటలు):** జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ స్కూల్ విద్యార్థులు శనివారం ములుగు జిల్లాలోని లక్నవరం, రామప్ప పర్యటక కేంద్రాలను వీక్షించడానికి విజ్ఞాన విహారయాత్రగా సుమారు 200 మంది విద్యార్థులను తీసుకెళ్లినట్లుగా పాఠశాల చైర్మన్, కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... లోటస్ పాండ్ పాఠశాలలో ప్రతి సంవత్సరం సుమారు మూడు విహారయాత్రలు నిర్వహిస్తామని అందులో ప్రైమరీ విద్యార్థులకు ఒకటి, హైస్కూల్ విద్యార్థులకు రెండు విహారయాత్రలు నిర్వహిస్తామని దీని ద్వారా విద్యార్థులకు ప్రతిరోజు చదువడం, పరీక్షలు అనే షెడ్యూల్ నుంచి మానసిక విజ్ఞానం కోసం విద్యార్థులకి ఇలాంటి విహారయాత్రలు ఎంతో తోడ్పడతాయని వీటి ద్వారా విద్యార్థుల పై ఉన్నటువంటి ఒత్తిడి తగ్గి ప్రశాంతంగా మిగిలిన రోజులు చదువుకోవడానికి ఉపయోగపడుతుందని, అంతేకాక విహారయాత్రల ద్వారా సందర్శించిన ప్రదేశాల యొక్క చరిత్ర వాటి యొక్క ప్రాముఖ్యత విద్యార్థులకు వివరించడం ద్వారా గత చరిత్ర విషయాలు తెలుస్తాయని దీనితో భవిష్యత్తులో ఏ స్థాయిలో ఉండాలని అటువంటి విషయాలు కూడా వారికి కొంత స్థాయిలో అర్థమవుతుందని అందుకోసమే ప్రతి శనివారము పాఠశాల విద్యార్థులకు ఏదో ఒక అంశంపై ప్రత్యేక పర్యటన కానీ క్విజ్, డ్యాన్స్, ఇతర అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. డిసెంబర్ 22 నుండి 26 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొన్ని ముఖ్యమైన ప్రదేశాలు విహారయాత్ర కూడా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నడిపెల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రహమాన్, సత్యనారాయణ, కవితా రెడ్డి, ఉదయశ్రీ, లావణ్య,పద్మ, శ్రీవాణి, సమీనా, నజ్మా, రాజశేఖర్, ఫక్రోద్దీన్, సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధి జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి డిసెంబర్ 09 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్, కొత్తకొండ, భీమదేవరపల్లి, గాంధీనగర్, మల్లారం తదితర గ్రామాలలో కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో ముల్కనూర్ అంబేద్కర్ సెంటర్ వద్ద ఘనంగా సోనియాగాంధి జన్మధిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులు స్వీట్స్ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలోకేతిరి లక్ష్మారెడ్డి, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, పిడిశెట్టి కనకయ్య, కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, కొలుకూరి రాజు, ఆధరి రవి, గుర్రాల మహేందర్రెడ్డి, గుర్రాల భాస్కర్ రెడ్డి, చంటయ్యపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కంతుల నరేందర్, గుర్రాల తిరుపతిరెడ్డి, దామోదర్ రెడ్డి, రాజు, మా రెడ్డి తిరుపతిరెడ్డి, మహేందర్ రెడ్డి, గుంటి సదానందం, కర్ణకంటి శీను, భూక్య రవి, ముప్పు నవీన్, సిద్ధమల్ల మొండయ్య, రాజమౌళి, అశోక్, ఉప్పుల కుమారస్వామి, కంకల సమ్మయ్య, సిద్ధమల్ల వెంకటేష్, పూదరి రవీందర్, వణేష్, సిద్ధమల్ల మొండయ్య, రాజమౌళి, అశోక్, పిడిశెట్టి శ్రీనివాస్, ముహమ్మద్ పాషా, జోడుముంతల వెంకటస్వామి, కొత్తకొండ ఉపసర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ, చింతరాజు, కోతి రవి, కొంగో%శీ%డ సమ్మయ్య, గూటం బాబు, మహిళ మండల అధ్యక్షులు చిదురాల స్వరూప, నాయకులు మాచర్ల సదానందం, బొల్లంపల్లి రాజు, మార్పాటి శ్రీనివాస్ రెడ్డి, పచ్చునూరి కరుణాకర్, డబ్బా శంకర్, తాళ్లపల్లి సదానందం, ప్రభాకర్, దండ పెల్లి కమలాకర్, మ్యాక స్వామి, అంబాల రాజు, మాడుగుల చింటూ, నాగరాజు, కత్తుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్ లో ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ అభిమానుల సంబరాలు



**గొల్లపల్లి డిసెంబర్ 09(ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు ఎన్నారైలు ధర్మపురి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విజయం సాధించి అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంను పురస్కరించుకొని దుబాయ్ లోని వివిధ ప్రాంతాల్లో ఆయన అభిమానులు శనివారం ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసుకుని స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలను ప్రదర్శిస్తూ ఆయనకు మద్దతుగా నినాదాలు చేస్తూ విజయోత్సవ సంబరాలను నిర్వహించుకున్నారు. ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలుపుతూ, ప్రజా సంక్షేమంలో నిరంతరాయంగా కొనసాగిస్తూ నిరుపేదలు బడుగు బలహీన వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన లక్ష్మణ్ కుమార్ కు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గడ్డం మహేష్, శశిధర్ రెడ్డి, బాలే లోహిత్ కుమార్ వర్మ, బొల్లి వంశీకృష్ణ బాలే రవీందర్, బొమ్మెన, రాజేష్, రాజిరెడ్డి తిరుపతి, పుల్లే మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


## హుస్నాబాద్‌కు డిసెంబర్ 11న మంత్రి పొన్నం ప్రభాకర్ రాక



**భీమదేవరపల్లి డిసెంబర్ 9 (ప్రజామంటలు) :** హుస్నాబాద్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర రవాణా, బీసీ శాఖా మాత్యులుగా నియమితులైన పొన్నం ప్రభాకర్ ఈ నెల 11 వ, తేదీన తొలి సారిగా హుస్నాబాద్ కి రానున్నారు. హైదరాబాదులో ఉదయం 7 గం.లకు బయలుదేరి, తుర్కపల్లి, గజ్వేల్, ప్రజ్ఞాపూర్, సిద్దిపేట మీదుగా మధ్యాహ్నం 2 గం.లకు బస్వాపూర్ కు చేరు కుంటారు. అక్కడి నుండి హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభి మానులు ప్రజలు ఘన స్వాగతం పలుకుతారు. హుస్నాబాద్ టౌన్ శివారు నుండి ఊరేగిం పుగా బయలుదేరి 4 గం.ల వరకు అంబేడ్కర్ చౌరస్తా కు చేరుకుంటారు. అక్కడ హుస్నాబాద్ ప్రజలను ఉద్దేశించి పొన్నం ప్రసంగిస్తారు. ఆ తర్వాత హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంకు చేరుకొని పొన్నం ప్రజలకు అందుబాటులో ఉంటారు.

## మహిళా కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుల నియామకం

**నియామక పత్రాలు అందజేసిన మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప**



**భీమదేవరపల్లి డిసెంబర్ 09 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో మండల మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సునీతా రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బంక సరళ యాదవ్ ఆదేశాల మేరకు మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీ నియామకాలు చేపట్టారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షుల నియామక పత్రాల్ని మండల కాంగ్రెస్ మహిళ అధ్యకులు చిదురాల స్వరూప అందజేసారు. ముల్కనూర్ చిదురాల విజయ రెడ్డి, మల్లారం గోపగాని రాణి, వంగర కులకంఠ అమలా రెడ్డి, రంగయ్యపల్లి మామిడాల విజయ, మాణిక్య పూర్ అంకతి లక్ష్మి, గాంధీ నగర్ సుమలత, భీమదేవరపల్లి కక్కర్ల యశోద, ముస్తఫాపూర్ కడారి మైసమ్మ, రసూల్ పల్లి కనవేన దివ్య, కొప్పూరు సంగం ఉపేంద్ర, విశ్వనాథ కాలనీ వల్లపు తిరుమల, గట్ల నర్సింగాపూర్ కవ్వం పల్లి స్వర్ణలత, ధర్మారం బొక్క పద్మ, బొల్లోనిపల్లి మెడబోయిన రమ, మంగళపల్లి పెద్దబోయిన వసంత లను గ్రామ శాఖ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు గా నియామక పత్రాలు అందుకున్నారు. కాగా కొత్తకొండ, కొత్తపల్లి, చంటయ్య పల్లి,వీర్లగడ్డ తండా గ్రామాల నియామకం త్వరలో చేపట్టనున్నట్లు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప తెలిపారు.

## నామమాత్రంగా మండల సర్వసభ్య సమావేశం





**భీమదేవరపల్లి డిసెంబర్ 09 (ప్రజామంటలు):** భీమదేవరపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ సమావేశం శనివారం సాదాసీదాగా కొనసాగింది. ఎంపీపీ జక్కుల అనిత అధ్యక్షతన ఎంపీడీవో లంకపల్లి భాస్కర్ సమావేశాన్ని నిర్వహించారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ సమ్మక్క జాతర వద్ద జై భీమ్ భవనం నిర్మించడానికి మండల సర్వసభ్య సమావేశంలో ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, జెడ్పిటిసి వంగ రవి మాట్లాడుతూ కేజీబీవీ స్కూల్ వెనుక జై భీమ్ భవన నిర్మాణం జరుగుతే మండల ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. వివిధ శాఖ అధికారులు వారు చేస్తున్న పనితీరు గురించి ప్రతి అధికారిని ఎంపీడీవో వివరణ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజు, కో ఆప్షన్ మెంబర్ షార్పోద్దీన్, సర్పంచుల ఫోరం రాజిరెడ్డి, సర్పంచులు మాడుగుల కొమురయ్య, రవీందర్, ఎంపీటీసీలు సాతూరి, రమాదేవి, అప్పని పద్మ, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**ఆర్టీసీ బస్సులో 'మహిళలకు ఉచిత ప్రయాణం' పథకం ప్రారంభం**



**ఎల్కతుర్తి డిసెంబర్ 09 (ప్రజామంటలు):** తెలంగాణ తల్లి సోనియా గాంధీ 77వ జన్మదిన సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సోనియా గాంధీ గారి చిత్రపటానికి మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం బస్టాండ్ కూడలిలో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. అనంతరం ఎల్కతుర్తి బస్టాండ్ లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సులో ప్రయాణించే అవకా శం కల్పించిందని చెబుతూ బస్సులో ప్రయాణిస్తున్న మహిళలకు వివరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు స్వీట్లు పంపించేశారు. మహిళల కు టికెట్ లేకుండా ఉచితంగా బస్సులో ప్రయాణించడం కాంగ్రెస్ పార్టీ ఘనత అ ని, హుస్నాబాద్ ఎమ్మెల్యే, రవాణా శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్ గౌడ్ ఈ పథకాన్ని ప్రారం భించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు, సుకినే సంతాజి, పీసీసీ మెంబర్. బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, దాట్ల రాము, ముప్పు మహేందర్, బత్తిని రవి, పెద్ది సరిత, పిన్నింటి సుష్మ రెడ్డి, శనిగరం స్వరూప వెంకటేష్, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా జనరల్ సెక్రెటరీ, మండ సుమన్ గౌడ్, హింగే శ్రీకాంత్, దూలం సతీష్, ఎనకమూరి చందర్రావు, కృష్ణుడు వినయ్, అంబాల శ్రీకాంత్, ముప్పు శ్రీనివాస్, బచ్చు శ్రీధర్ రావు, బొక్క భాస్కర్, అంబాల రమేష్, సీనియర్ నాయకులు పాక రమేష్, అంబాల స్వామి, ఈర రమేష్, ఎర్రోళ్ల చైతన్య, శ్రావణ్, ఎర్రోళ్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 09 (ప్రజామంటలు):** మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గూడపు పరసయ్య 60 సంవత్సరాలు వ్యక్తి గత కొంతకాలం నుండి తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ ఉండడం వలన చికిత్స నిమిత్తం వివిధ హాస్పిటల్ తిరిగిన కూడా ఆరోగ్యము బాగు పడకపోవడంతో బాదపడుచు ఉండేవాడు. ఆ తరువాత మద్యానికి బానిసాయి ఈరోజు మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఏదో పురుగుల మందు తాగడంతో చికిత్స నిమిత్తం వెంటనే మెట్ పల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని పోగా తర్వాత చికిత్స పొందుతూ మరణించినాడని డ్యూటీ డాక్టర్ ధృవీకరించినాడు. మృతుడికి ఒక కొడుకు, ఇద్దరు కూతుర్లు గలరు. మృతుని కూతురు హేమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్. ఉమాసాగర్ తెలిపారు.

## రాష్ట్ర టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావును సన్మానించిన టూరిజం ఉద్యోగులు



**భీమదేవరపల్లి డిసెంబర్ 09 (ప్రజామంటలు):** రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును టూరిజం శాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలసి ఘనంగా సన్మానించినారు. శనివారం సెక్రటేరియట్లో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఫ్లవర్ బొకే, శాలువాతో శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. టూరిజం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సబ్బు రాజమౌళి, రంగస్వామి, చైతన్య యాదవ్, సైదులు, రమేష్ తదితర ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (09-12)_times of varha main (13-2).qxd 12/10/2023 6:14 AM Page 6



# ఆయుధమైన ఓటు!



కత్తి కన్నా కలం గొప్పదే!
విశృంఖలంగా ఖడ్గ విహారం చేస్తే
అధికారం కుదేలవడం కాక తప్పదు!
ఇది ప్రజాస్వామ్య యుగం!
రాజుల కాలం, రాక్షసుల కాలం నాటి
అరాచకాలు ఏనాడో చెల్లుబడి పోయాయి!
చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకోవడం
ఎన్నాళ్ళు కొనసాగుతుంది?
మిగులు బడ్జెట్ తెలంగాణా ముఖచిత్రం
పదేళ్ళలో తల్లకిందులై పోయింది,
అధినేత వచ్చుడో చచ్చుడో
తెలంగాణా పిత జయశంకరుడి నిర్యాణంతోనే ముగిసింది!
ఆరులక్షల కోట్ల అప్పుల భారం ప్రజలపైనే పడింది!
ఖజానా అంతా నజారానాలకే సరిపోయింది,
చాయి, బిస్కట్ల ఖర్చుల దందా వ్యవహారం
పత్రికల్లో ప్రహసనమమై కోడై కూసింది! ఉద్యోగుల
జీతాలు, పెన్షన్ ల చెల్లింపులు గగనమై పోయాయి,

ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని
ఆసరాగా చేసుకొని
అధికార పీఠంతో ముడేసుకొని
నియంతలా మారితే
ప్రజలే ఓటు ఆయుధంతో బాహుబలులై నేలకూర్చారు!
ప్రజాస్వామ్య విలువలు, భారత రాజ్యాంగ లక్ష్యాలు,
ఆదర్శాలు, ఆశయాలు అర్థవంతమైతేనె
సమర్ధ పాలకులుగా మనగలుగుతారు!
వేలకు వేల ఎకరాల ఆక్రమణలు, భూదందాలు,
అక్రమాల చిట్టాలు కోకొల్లలుగా బయటకు వస్తున్నాయి!
మద్యం, గ్రానైట్ మాఫీయాలు వీర విహారం చేశాయి!,
విశ్వనగరంగా తీర్చిదిద్దామని చెప్పుకుంటున్న
భాగ్యనగరం పాలకుల దోపిడీలకు వరమై పోయింది!
రియల్ ఎస్టేట్ అధికార పాశానికి దాసోహమైంది,
కార్పొరేట్ విద్యా, మెడికల్ మాఫీయాలు తెగ రెచ్చిపోయాయి!
నాయకుల సొంత పేర్లమీదే విశ్వవిద్యాలయాలు వెలశాయి,
విదేశీ విశ్వవిద్యాలయాల
దర్వాజాలు దర్జాగా తరలి వచ్చేశాయి!
ఎక్కడ చూసినా ముడుపుల వ్యవహారాలే
ప్రధానంగా చర్చకు వచ్చాయి,
నిరుద్యోగం మండింది,
లీకులతో పబ్లిక్ సర్వీస్ కమీషన్ డొల్లడొల్లగా మారింది!
మార్కుల అవకతవకల్లో ఇంటర్ విద్యార్థులు
వందమంది ఆత్మహత్యల పాలయ్యారు,
గొర్రెల మందలాగా సలాహాదారులే వ్యయకారకులయ్యారు!
విలాసాలు, ఆక్రమణల పర్వాలు,
వంది మాగధులు,
భజన పరులు,
అధినాయకత్వానికి శాపంగా మారాయి!
సమస్యల వలయంలో కూరుకున్నా
ధరణీధీశుడై ముందున్న సవాళ్ళను
లెక్కచేయ కుండానే చక్రం తిప్పాడు!

చివరకు కాలం పామై కాటేసింది!
దశాబ్ది పాలన దుశ్శాసన పర్వాలకు
ప్రజలే బుద్ధి చెప్పారు!
కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణాల్లో
గంప గుత్తా అక్రమాలు,
నడుములు విరిగిన మూడు ప్రాజెక్టుల తీరు
అంతర్జాతీయంగా చర్చల్లో చర్చగానే మారింది!
లక్ష కోట్ల నిర్మాణాల అవినీతి ఎవ్వరి ఖాతాలో పడ్డాయి!
పేదల కిచ్చిన డబుల్ గదుల ఇండ్ల నిర్మాణాలు
అస్మదీయులకె వచ్చాయన్న ఆరోపణలు,
గాయి గాయి గత్తరు గత్తరు పనులు,
అయినా అవి చిన్నపాటి వర్షాలకే
ఎండుటాకుల్లా శిథిలమై వణుకుతున్నాయి!
పేకమడల్లా కట్టిన చెక్ ధ్యాంల నిర్మాణాలు
వరదల్లో కొట్టుకొని పోయాయి!
ఇవన్నీ ప్రజాస్వామ్య గొంతుకలే ప్రశ్నిస్తున్నాయి!
అప్రహితంగా గుట్టల విధ్వంసాలు,
ప్రకృతి సంపదల దోపిడీలు
పర్యావరణాన్ని అతలాకుతలం చేసింది!
ఇథనాల్ ప్యాక్టరీ వ్యవహారం ప్రజాగ్రహమై పోయింది,
భూతాపాన్ని పెంచడానికి సహకరించాయి!
బహుజన వీరుడు సర్వాయి పాపన్న
సంచరించిన కోటలు,
గుట్టలకే రక్షణ లేకుండా పోయింది!
మాతృభాష మనుగడ అమాస బతుకై పోయింది,
బ్రిటీషోడి ఆంగ్లం రారాజై కోయిలై పాడింది!
పేరుకె ప్రపంచ తెలుగు మహాసభలు,
అగ్రనేతల రాజరికమే తాండవించింది!
వందలాది కోట్లు ఖర్చయినా,
పాలకులే తమ గొప్పల్ని వల్లెవేసుకొన్నారు,
అట్ట హాసాలు, కాన్వాయిలు,
అస్మదీయుల కవి కలాలు, పోలీస్ జులుం,

అధికారమదం తలకెక్కిపోయింది!
దొర దారికాచిన ప్రతిపక్షాలు గృహనిర్భంధాల పాలయ్యారు,
గండికోటగా అవతరించిన ప్రగతి భవన్
ప్రజాభవన్ కాలేక పోయింది,
దర్పంగా మారిన ఫాం హవుస్ ప్రవాసాలు,
దొరల గడీల రాజ్యాన్ని ఓటర్లే తిప్పి కొట్టారు!
విప్లవ జ్వాలిక గంటల కొద్దీ
గేట్ల దగ్గిర పడి గాపులు పడుతూ
వేచి చూచినా దొర దర్శనం చిక్కలేదు!
తెల్లపలకల మార్బుల్ సౌధాల్లోకి ప్రతిపక్ష
ఎంపీ, ఎమ్మెల్యేలకే అడుగు పెట్టే
అవకాశం చిక్క లేదు!
నగుబాలు పాలైన కట్టుదిట్టాలు,
అమరులైన పన్నెండు వందల మందికి
ఏం దక్కాయి? అశువులు బాసిన
శ్రీకాంతాచారి కుటుంబానికి ఏమిచ్చావ్!
అట్టహాసంగా ఓరుగల్లు కోటలో నిర్మాణాలు
ప్రారంభించిన కాళన్న స్మారక భవనం ఇంకా అసంపూర్తి
నిర్మాణాల్లోనే కునారిల్లుతోంది!
అమరవీరుల స్థూపాలు కట్టుకొంటే
సరిపోతుందాయని
అమరుల కుటుంబాలే ప్రశ్నిస్తున్నాయి!
ప్రజాస్వామ్య రాజ్యానికి కొన్ని హద్దులు సరిహద్దులుంటాయి!
అభయ హస్తాలు చాదస్తాల దారి వెళ్ళకూడదు,
ప్రశ్నించే తత్వాన్ని కాదంటే ఎలా?
అభివృద్ధిని విస్మరిస్తే,
అతిక్రమిస్తే ఏ పార్టీకైనా
పరాజయం పాలు తప్పదు!

రచన:
సంకేపల్లి నాగేంద్రశర్మ, కరీంనగర్.

## నిలకడగా కెసిఆర్ ఆరోగ్యం

### హెల్త్ బులిటెన్ విడుదల చేసిన యశోదా వైద్యులు

**హైదరాబాద్,డిసెంబర్9:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆరోగ్యం నిలకడగా ఉందని యశోద వైద్యులు తెలిపారు. సోమాజీగూడలోని యశోద ఆస్పత్రిలో శుక్రవారం నాడు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో కేసీఆర్‌కు 20 మంది వైద్యుల బృందం సర్జరీ పూర్తి చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యుల బృందం తెలిపింది. కేసీఆర్ ఆరోగ్యానికి సంబంధించిన హెల్త్ బులెటిన్‌ను సోమాజీగూడలోని యశోద ఆస్పత్రి వైద్యులు విడుదల చేశారు. కేసీఆర్‌కి తుంటి నొప్పి తగ్గిందని రోజంతా విశ్రాంతి తీసుకున్నారని చెప్పారు. మల్టీ డిసిప్లినరీ డాక్టర్ల బృందం కేసీఆర్ ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అంతర్జాతీయ అంబులేషన్ మార్గదర్శకాల ప్రకారం హిప్ రీప్లేస్ సర్జరీ చేసుకున్న వ్యక్తిని 12గంటల లోపు నడిపించాలని అందులో భాగంగానే కేసీఆర్ కొంత సమయం నడిచారని వైద్యుల బృందం తెలిపింది. ఆర్థోపెడిక్ సర్జన్ ఫిజియోథెరపీ బృందం పర్యవేక్షణలో కేసీఆర్ నడిపించామని చెప్పారు. కేసీఆర్ 8 వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించిన విషయం తెలిసిందే.

## ప్రమాణానికి ఉత్తమ్, కోమటిరెడ్డిలు దూరం

### ఎంపి పదవికి రాజీనామా చేయకపోవడమే కారణం





**హైదరాబాద్,డిసెంబర్9:** తెలంగాణ అసెంబ్లీలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలంతా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ 100 మంది ఎమ్మెల్యేల చేత ప్రమాణం చేయించారు. కొంత మంది ఎమ్మెల్యేలు ప్రమాణం చేయలేదు. ఆయా కారణాల చేత ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారానికి హాజరు కాలేకపోయారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇంకా తమ ఎంపీ పదవులకు రాజీనామా చేయలేదు. దీంతో వారు ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేయలేదు. ఇక మాజీ సీఎం కేసీఆర్ గాయం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో వారు అసెంబ్లీకి రాలేదు. మాజీ మంత్రి కేటీఆర్ కూడా ఆస్పత్రిలో కేసీఆర్ దగ్గరే ఉండిపోవడంతో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేక పోయారు. బీఆర్ఎస్ నుంచి కడియం శ్రీహరి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, పద్మారావు గౌడ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి కూడా ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేయలేదు. బీజేపీ ఎమ్మెల్యేలు అయితే అసెంబ్లీకే డుమ్మా కొట్టారు. ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఉంటే అసెంబ్లీకి రామని.. ప్రమాణం చేయమని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రకటించారు. దీంతో బీజేపీకి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు శాసనసభకు రాలేదు. ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం పూర్తికాగానే అసెంబ్లీని ఈనెల 14కు ప్రొటెం స్పీకర్ వాయిదా వేశారు. సోమవారం రోజు స్పీకర్ ఎన్నిక కోసం బులెటిన్ విడుదల కానుంది. స్పీకర్ నామినేషన్ల కోసం రెండు రోజుల గడువు విధించింది. ఈనెల 14న గురువారం తిరిగి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతాయి. 15 న గురువారం రోజు స్పీకర్ ఎన్నిక జరగనుంది. 16న శుక్రవారం రోజు అసెంబ్లీ, మండలి జాయింట్ సెషన్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించనున్నారు. శనివారం రోజు గవర్నర్ స్పీచ్‌కు ధన్యవాదాల తీర్మానం జరగనుంది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రిప్లై ఇవ్వనున్నారు. స్పీకర్ రేసులో కాంగ్రెస్ నుంచి గడ్డం ప్రసాద్ కుమార్ ముందు వరుసలో ఉన్నారు. దాదాపుగా ఆయన పేరు ఖరారైనట్లు తెలుస్తోంది. విపక్షాల నుంచి ఇంకెవరైనా వేస్తారేమో వేచి చూడాలి.

## కొట్టుకు పోయిన గుండ్లకమ్మ రెండోగేటు

### సర్కార్ తీరుపై మండిపడ్డ విపక్షనేతలు

**ఒంగోలు,డిసెంబర్9:** ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం మల్లవరంలోని కందుల ఓబులరెడ్డి జలాశయం (గుండ్లకమ్మ రిజర్వాయర్)కు చెందిన రెండో గేటు అడుగు భాగం శుక్రవారం రాత్రి కొట్టుకుపోయింది. దీనిపై సర్కార్ నిర్లక్ష్యమే కారణమని విపక్షాలు మండిపడ్డాయి. ఇంత నిర్లక్ష్యమా అని చంద్రబాబు, లోకేశ్, అచ్చన్నాయుడులు విమర్శలు గుప్పించారు. సీఎం జగన్ ఉ త్తుత్తి బటన్లు నొక్కుతూ, పాలన గాలికొదిలేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లు కొట్టుకుపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రజాధనం దోచి దాచుకునే బిజీలో సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. టీఎంసీకి, క్యూసెక్కుకు తేడా తెలియని వారికి నీటి పారుదల శాఖ కట్టబెట్టారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. ప్రభుత్వ తీరు మారకుంటే ప్రాజెక్టుల వద్ద ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికే ఓ గేటు కొట్టుకుపోయి ఏడాది గడిచినా దాని స్థానంలో కొత్తది ఏర్పాటు చేయలేదు. కాగా, శుక్రవారం రాత్రి 8:45 గంటలకు మరో గేటు కూడా విరిగి కొట్టుకుపోయింది. దీంతో ప్రాజెక్టులో నీళ్లన్నీ వృథాగా సముద్రం పాలవుతున్నాయి. జలాశయం కింద కుడి, ఎడమ కాలువల పరిధిలో 80 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. రిజర్వాయర్ లో చేపల వేటతో 2 వేలకు పైగా మత్స్యకార కుటుంబాలు బతుకుతున్నాయి. ఈ క్రమంలో అధికారులు చర్యలు చేపట్టారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ గేటు కొట్టుకుపోవడంతో సముద్రంలోకి నీళ్లు వృథాగా పోతున్నాయి. జలాశయం పూర్తి సామర్థ్యం 3.8 టీఎంసీలు కాగా, గతేడాది ఆగస్టులో 3వ గేటు కొట్టుకుపోయే సమయానికి జలాశయంలో 3 టీఎంసీల నీళున్నాయి. ఆ సమయంలో 1.5 టీఎంసీలు సముద్రంలోకి వృథాగా పోయాయి. అయితే, గేటు మరమ్మతు చేయాలంటే మొత్తం జలాశయం ఖాళీ చేయాలని ఇంజినీరింగ్ అధికారులు సూచించారు. ఈ క్రమంలో ఆ గేటుకు తాత్కాలిక మరమ్మతు చేసిన తర్వాత జలాశయంలో నీటి నిల్వను 1.7 టీఎంసీలకే పరిమితం చేశారు. మిగ్ జాం తుపాను ముందు జలాశయంలో 1.3 టీఎంసీలే ఉన్నాయి. తుపాను కారణంగా భారీ వర్షాలతో ఎగువ ప్రాంతం నుంచి ఇన్ ఎ÷-లో ఎక్కువగా వచ్చింది. దీంతో 2.5 టీఎంసీల నీరు జలాశయంలో చేరగా, బుధవారం 2 గేట్లు ఎత్తి కొంత నీరు దిగువకు వదిలారు. ఈ క్రమంలో ప్రవాహ ధాటికి రెండో గేటులోని అడుగు భాగం కొంత కొట్టుకుపోయింది. దీంతో శుక్రవారం రాత్రి వరకూ అర టీఎంసీల నీరు వృథాగా పోయినట్లు తెలుస్తోంది. గేటు కొట్టుకుపోవడంతో స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. దీంతో అధికారులు అక్కడ విద్యుత్ సరఫరా నిలిపేశారు. వరద నీరు దిగువకు పోటెత్తుతుండడంతో జలాశయం పరీవాహక ప్రాంతం ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ తాజాగా ఆయా గ్రామాల్లో దండోరా వేయించారు. ఈ క్రమంలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గేటుకు మరమ్మతు చేయించాలని కోరుతున్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ నిర్మించి 15 ఏళ్లు పూర్తి కాకముందే గేట్లు తుప్పు పట్టేశాయని స్థానికులు చెబుతున్నారు. మొత్తం 15 గేట్లలో చాలా వరకూ పాడయ్యాయని, వాటిని మార్చాలని నిపుణులు ప్రభుత్వానికి నివేదించారు. మరమ్మతులకు రూ.3 కోట్లతో సర్కారుకు ప్రతిపాదనలు సైతం పంపారు. 2022 జూన్ నెలలో రూ.98 లక్షలు మంజూరు చేశారు. ఈ ప్రాజెక్టును కేంద్ర అధికారులు సందర్శించి, మొత్తం 12 గేట్లు బాగు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ క్రమంలో అధికారులు చర్యలు చేపడుతున్నారు.

## యానిమల్‌లో ఆ సన్నివేశం గురించి ఆమె ఏం చెప్పిందంటే

త్రిప్తి డిమ్రి పేరు ఇప్పుడు ప్రతి దగ్గరా మారుమోగుతోంది. ఆమె అగ్ర నటి అని కాదు, లేదా ఆమె కథానాయకురాలిగా చేసిన సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర పెద్ద విజయం సాధించింది అని కాదు. ఆమె 'యానిమల్' ఎంనితిఎజీశ్రీ సినిమాలో చేసిన ఒక బోల్డ్ సన్నివేశంతో ఆమె పేరు మారుమోగిపోతోంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వచ్చిన 'యానిమల్' సినిమాలో రణబీర్ కపూర్, రష్మిక మందన్న జంటగా నటించారు. ఈ సినిమాలో రెండో సగంలో రణబీర్ కపూర్ తో త్రిప్తి డిమ్రి కనిపిస్తుంది. అందులో భాగంగానే ఒక సన్నివేశంలో రణబీర్ తో పాటు త్రిప్తి నగ్నంగా కనిపిస్తారు. ఈ సన్నివేశం చెయ్యడానికి చాలా ధైర్యం ఉండాలి, అలాగే ఇది ఒక బోల్డ్ సన్నివేశం. దీని గురించి త్రిప్తి ఇంతవరకు మాట్లాడలేదు, ఇప్పుడు మాట్లాడుతున్నారు. విడుదలైన రోజు ఏమీ అంత బజ్ ఆమె గురించి రాలేదుట, కానీ రెండో రోజు నుంచీ ఆమె గురించి అందరూ ఆరా తీయడం మొదలెట్టారు అని చెప్తోంది. ఆమెకి కూడా చాలా మెసేజ్ లు, ఫోన్ కాల్స్ వచ్చాయి అని చెప్తోంది. "ఈ సినిమా రంగంలోకి రావటానికి, నటిని అవడానికి ఎవరూ నన్ను ఫోర్స్ చెయ్యలేదు. నాకిష్టమై నేను వచ్చాను. నటనలోకి దృష్టి పెట్టాక, నేను అన్ని రకాల పాత్రలను పోషించాలని అనుకున్నాను. నా పాత్ర కథకి ఎంత అవసరమో అంత చెయ్యడానికి కూడా నేను సిద్ధం అయ్యాను," అని చెప్పుకొచ్చింది. ఈ 'యానిమల్' సినిమా గురించి మాట్లాడుతూ, ముందుగా దర్శకుడు సందీప్ వంగా ఆ సన్నివేశం గురించి చెప్పారు, అలాగే కథ కూడా నేరేట్ చేశారు. నేను అలా చెయ్యడం కథకి చాలా అవసరం అనుకున్నాను, అందుకే చేసాను. షూటింగ్ చేసేటప్పుడు కేవలం నలుగురం మాత్రమే ఆ గదిలో వున్నాము అని చెప్పింది త్రిప్తి. "నేను, రణబీర్ కపూర్, దర్శకుడు సందీప్, సినిమాటోగ్రఫర్ మేము నలుగురమే ఆ గదిలో వుండి ఈ సన్నివేశం చేసాము.

## ఆర్టీసీలో ఉచిత ప్రయాణం - మహిళల మోమున చిరునవ్వు

### రెండు పథకాల అమలుపై హర్షం - పట్టణంలో సంబరాలు

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి



**జగిత్యాల డిసెంబర్ 09 (ప్రజామంటలు):** ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ లలో, మహాలక్ష్మి, చేయూత పథకాలు అమలు చేయడంతో మహిళల మోములో చిరునవ్వు వికసించిందని, పథకాల అమలుతో తెలంగాణ ప్రభుత్వం మహిళా పక్షపాతిగా స్థానం సంపాదించ్చిందని జిల్లా. మహిళా. కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా ఇచ్చినా ఆరు గ్యారంటీ లను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిందని, గ్యారంటీ లకు ప్రజల్లో విశేషా స్పందన వచ్చిందన్నారు. ప్రజా స్పందనతో, ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం జరిగిందన్నారు. సీఎం గా రేవంత్ నాయకత్వం లో ప్రభుత్వం పాలనా పగ్గాలు చెప్పటి మరుసటి రోజే ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీ లను అమలు చేసిందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కు మహిళలు, ట్రాన్స్ జెండర్ ల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. ప్రజలు సంతోషంతో ఉన్నారని, తొలి ప్రయాత్నం తోనే మహిళలు ప్రభుత్వం ను ఆదరించడం, ఆశీర్వదించడం శుభపరిణామం అన్నారు. భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజనీకం అపోహలకు గురి కావద్దని, అబద్దలను, అసత్య ప్రచారాలను, ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం ను తిప్పికొట్టి ప్రజా ప్రభుత్వం ను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ బాధ్యులు తాటిపర్తి శోభారాణి, అల్లాల సరిత రమేష్ రావు, పిప్పరి అనిత శ్రీనివాస్, చిట్ల లత అంజన్న, తోపారపు లావణ్య రజినీకాంత్, నాగిరెడ్డి రజిత, సాగరిక, తాటిపర్తి వినూత్న రెడ్డి తదితరులున్నారు.



జగిత్యాల మండలం అంబారిపేట కొండపై వేంచేసి ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం కార్తీక మాసం పురస్కరించుకొని భక్తులు విశేష సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు. అల్లిపూర్ గ్రామానికి చెందిన భక్త బృందం ఆలయంలో భజన కీర్తనలు కొనసాగించారు. స్వామి నామస్మరణతో ఆలయమంతా మార్మోగింది. విచ్చేసిన భక్తులకు ఆలయ నిర్వహకులు తీర్థప్రసాద వితరణతో పాటు అర్చక స్వాములచే మహదాసీర్వచనం చేశారు.

# విశ్రాంతి లేకుండా ప్రాక్టీస్..

దక్షిణాఫ్రికాలోని డర్బన్ చేరుకున్న తర్వాత, భారత క్రికెట్ జట్టు మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో మొదటి టీ20 కోసం శిక్షణను ప్రారంభించడంలో బిజీగా మారింది. ఈమేరకు తమ అధికారిక ఖాతాలో ప్రాక్టీస్ ఫొటోలను షేర్ చేసింది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమ్ ఇండియా డిసెంబర్ 10న ప్రొటీస్‌తో తొలి టీ20 ఆడడం ద్వారా తమ ప్రచారాన్ని ప్రారంభించనుంది. ఇది మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్. తర్వాత రాహుల్ కెప్టెన్సీలో కేఎల్ మూడు వన్డేలు, రోహిత్ శర్మ కెప్టెన్సీలో రెండు టెస్టులు ఆడనున్నాడు. భారత్ వర్సెస్ ఆఫ్రికా తొలి టీ20లో శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్‌లు ఓపెనర్లుగా బరిలోకి దిగనున్నారు. స్టార్ స్పోర్ట్స్ ఫాలో ది బ్లూస్ ప్రకారం, ఇద్దరూ ఇప్పటికే నెట్స్‌లో ప్రాక్టీస్ చేయడం ప్రారంభించారు. గిల్-జైస్వాల్ తర్వాత శ్రేయాస్ అయ్యర్, రుతురాజ్ గైక్వాడ్, మిడిలార్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, రింకూ సింగ్, తిలక్ వర్మలు ఉన్నారు. ఈ రోజు ఆటగాళ్లందరూ మరోసారి ప్రాక్టీస్ చేస్తారు. ఇండియా - సౌత్ ఆఫ్రికా 1వ టీ20 మ్యాచ్ స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుంది. డిస్నీ హాట్‌స్టార్ మ్యాచ్‌లను ఆన్‌లైన్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. రాత్రి 9:30 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. భారత టీ20 జట్టు: యస్వావి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, దీపక్ చాహర్.

భారత్-దక్షిణాఫ్రికా సిరీస్ షెడ్యూల్..

టీ20 సిరీస్..



డిసెంబర్ 10: 1వ టీ20- కింగ్స్‌మీడ్, డర్బన్ డిసెంబర్ 12: 2వ టీ- సెయింట్ జార్జ్ పార్క్, గ్కెబెర్హా డిసెంబర్ 14: 3వ టీ20 - న్యూ వాండరర్స్ స్టేడియం, జోహన్నెస్‌బర్గ్.

వన్డే సిరీస్..

డిసెంబర్ 17: 1వ - న్యూ వాండరర్స్ స్టేడియం, జోహన్నెస్‌బర్గ్ డిసెంబర్ 19: 2వ - సెయింట్ జార్జ్ పార్క్, గ్కెబెర్హా డిసెంబర్ 21: 3వ - బోలాండ్ పార్క్, పార్ల్

టెస్ట్ సిరీస్.. డిసెంబర్ 26-30: 1వ టెస్ట్- సూపర్‌స్పోర్ట్ పార్క్, సెంచూరియన్ జనవరి 3-7: 2వ టెస్ట్- న్యూలాండ్స్, కేప్ టౌన్.

## ఆసీస్ క్రికెట్ బోర్డు కంటే బీసీసీఐ ఆదాయం దాదాపు 28 రేట్లు అధికం



బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా ( బీసీసీఐ).. ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ బోర్డుగా పేరుగాంచింది. ప్రపంచ క్రికెట్‌లో తమ ఆధిపత్యాన్ని భారత క్రికెట్ బోర్డు ఇప్పటికి కొనసాగిస్తోంది. ప్రతీ సంవత్సరం తమ నికర అదాయాన్ని బీసీసీఐ పెంచుకుంటూ వెళ్తుంది. క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. అయితే, ప్రస్తుతం బీసీసీఐ క్రికెట్ బోర్డు నెట్ వర్త్ 2.25 బిలియన్ డాలర్లు ( సుమారు రూ.18760 కోట్లు). కాగా, మరే ఇతర ఏ క్రికెట్ బోర్డు కూడా బీసీసీఐ దారిదాపుల్లో కనిపించడం లేదు.. అయితే, బీసీసీఐ తర్వాత సెకండ్ ప్లేస్ లో ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ఉంది. క్రికెట్ ఆస్ట్రేలియా వార్షిక ఆదాయం 79 మిలియన్ డాలర్లు( సుమారు రూ. 660 కోట్లు). అంటే ఆసీస్ క్రికెట్ బోర్డు కంటే బీసీసీఐ ఆదాయం దాదాపు 28 రేట్లు అధికంగా ఉంది. ఇక ఈ జాబితాలో మూడో స్థానంలో ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ఉండగా.. ఈసీబీ నెట్‌వర్త్ 59 మిలియన్ డాలర్లు(రూ.490 కోట్లు)గా ఉంది. అయితే, బీసీసీఐతో పాటు ఇతర క్రికెట్ బోర్డులు ఆటగాళ్ల కాంట్రాక్ట్‌లను, టోర్నమెంట్ నిర్వహణ, క్రికెట్ అసోషియేషన్‌లకు నిధుల విడుదల చేయడం లాంటివి చూసుకుంటాయి. బోర్డులకు మీడియా రైట్స్, స్పాన్సర్ షిప్‌ల రూపంలో తమ ఆదాయాన్ని ఆర్జిస్తాయి. కాగా ఐపీఎల్ ద్వారా భారత క్రికెట్ బోర్డు ఆర్థిక వృద్ధి బాగా పెరిగిందని చెప్పొచ్చు. ఈ ఐపీఎల్ ప్రసార హక్కుల ద్వారా బీసీసీఐ భారీగా డబ్బును సంపాదిస్తుంది. 2023-27 ?కాలానికి గాను ఐపీఎల్ మీడియా రైట్స్ కోసం మూడు వేర్వేరు సంస్థలు కలిపి బీసీసీఐకి 48,390.32 కోట్ల రూపాయలు చెల్లించాయి. ఇక, వన్డే ప్రపంచకప్-2023కు భారతదేశం ఆతిథ్యం ఇచ్చింది. అయితే ఈ వరల్డ్ కప్ ఫైనల్లో టీమిండియా ఓటమి పాలైనప్పటికి.. భారత అర్థిక వ్యవస్థపై మాత్రం కాసుల వర్షం కురిసింది. ఎకమోనిక్ టైమ్స్ నివేదిక తెలిపిన వివరాల ప్రకారం.. రూ. 22 వేల కోట్లు భారత అర్థిక వ్యవస్థలోకి వచ్చినట్లు తెలుస్తుంది.

# నవీన్, కోహ్లీ మధ్య గొడవలోకి అందుకే ఎంటరయ్యా

నవీన్ ఉల్ హక్, విరాట్ కోహ్లీ మధ్య మాటల యుద్ధంతో ప్రారంభమైన ఐపీఎల్ 2023.. ఆ తర్వాత విరాట్ కోహ్లీ, గౌతమ్ గంభీర్ మధ్య వాగ్వాదంలా కొనసాగింది. అయితే మ్యాచ్ ముగిసిన తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్ గౌతమ్ గంభీర్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆటగాడు విరాట్ కోహ్లీ మధ్య వాగ్వాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు కోహ్లీ, నవీన్‌ల మధ్య గొడవలోకి తానెందుకు వెళ్లానో గంభీర్ చెప్పుకొచ్చాడు. 2023 టోర్నమెంట్‌లో, %=జదీ% వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ మధ్య ఒక మ్యాచ్ జరిగింది. దీనిలో ఆతిథ్య లక్నో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది.

అంతకుముందు మ్యాచ్‌లో, లక్నో ఫాస్ట్ బౌలర్ నవీన్ ఉల్ హక్, విరాట్ కోహ్లీ మధ్య మైదానంలో వాగ్వాదం జరిగింది. అయితే ఈ మ్యాచ్ తర్వాత, ఈ వాదన గౌతమ్ గంభీర్ వైపు వెళ్ళింది. “ఒక మెంటార్‌గా, నాకు భిన్నమైన నమ్మకం ఉంది. నా ఆటగాళ్ల కంటే ఎవరూ ఎక్కువ కాదు. మ్యాచ్ జరుగుతున్నప్పుడు, జోక్యం చేసుకునే హక్కు నాకు లేదు. కానీ, మ్యాచ్ ముగిసిన తర్వాత ఎవరైనా నా ఆటగాడితో వాదిస్తే, అతన్ని రక్షించే హక్కు నాకు ఉంది’ అంటూ చెప్పుకొచ్చాడు.

2024కి ముందు కొన్ని మార్పులు జరిగిన సంగతి తెలిసిందే. అందులో నవీన్, కోహ్లీ మధ్య పోరాటం ముగిసింది. అ తర్వాత గౌతమ్ గంభీర్ లక్నో సూపర్ జెయింట్స్‌ను విడిచిపెట్టిన సంగతి కూడా తెలిసిందే. 2023లో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో కోహ్లీ, నవీన్‌లు స్నేహితులయ్యారు. అయితే, గంభీర్ లక్నోను వదిలి తన పాత ఫ్రాంచైజీ కోల్‌కతా నైట్ రైడర్స్‌లో చేరాడు. గంభీర్ 2024 మెంటార్‌గా కనిపించనున్నాడు.

## ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి అన్నాబెల్..



ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ సీజన్-2 కోసం ముంబై వేదికగా వేలం జరుగుతోంది. ఈ బిడ్డింగ్‌లో ఆస్ట్రేలియా స్టార్ ప్లేయర్ అన్నాబెల్ సదర్లాండ్ జాక్ పాట్ కొట్టింది. రూ.40 లక్షల కనీస ధరతో వేలంలోకి వచ్చిన ఆమె కోసం ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తీవ్రంగా పోటీ పడ్డాయి. దీంతో బిడ్డింగ్ ఆసక్తికరంగా సాగింది. చివరకు ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ ఏకంగా.. రూ.2 కోట్లతో అనాబెల్‌ను సొంతం చేసుకుంది. 22 ఏళ్ల ఆల్ రౌండర్ అయిన అన్నాబెల్ సదర్లాండ్ ఇప్పటి వరకు ఆస్ట్రేలియా తరఫున 22 టీ20 మ్యాచ్‌లు ఆడింది. 97 పరుగులతో పాటు 10 వికెట్లు తీసింది. అలాగే 23 వన్డే మ్యాచ్‌ల్లో 342 రన్స్‌తో పాటు 22 వికెట్లు తీసింది. ఇక 3 టెస్ట్ మ్యాచుల్లో 170 పరుగులతో పాటు ఆరు వికెట్లు నేలకూల్చింది. అంతర్జాతీయ క్రికెట్‌లోకి రాక ముందు బిగ్ బాష్ లీగ్ లో మెరుపులు మెరిపించింది సదర్లాండ్. నిలకడగా పరుగులు చేయడంతో పాటు వికెట్లు తీయగలిగింది. టీ 20 స్పెషలిస్ట్‌గా గుర్తింపు పొందిన అన్నాబెల్ ఇప్పుడు వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో బంపరాఫర్ కొట్టేసింది. ఢిల్లీ ఆమెను రూ. 2 కోట్లకు కొనుగోలు చేసింది. ఇప్పటివరకు వుమెన్స్ ప్రీమియర్ లీగ్ వేలంలో ఇప్పటివరకు ఇదే అత్యధిక ధర కావడం విశేషం. అలిస్ క్యాప్సే, అరుంధతీ రెడ్డి, జెమీమా రోడ్రిగ్జ్, జెస్ జొనాస్సెన్, లారా హారిస్, మరిజాన్నె కాప్, మెగ్ లానింగ్, మిన్ను మణి, పూనమ్ యాదవ్, రాధా యాదవ్, షఫాలీ వర్మ, శిఖా పాండే, స్నేహ దీప్తి, తానియాస్ భాటియా. ఈ మహిళల ప్రీమియర్ లీగ్ వేలంలో భారత క్రికెటర్లు వేద కృష్ణ మూర్తి, పూనమ్ రౌత్, దేవికా వైద్య, ఎస్ మేఘనతోపాటు భారతి ఫుల్మాలి, మోనా మెష్రామ్ తదితరలకు నిరాశ ఎదురైంది. వీరి కోసం ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపలేదు. అయితే ఫైనల్ రౌండ్ వేలంలో అవకాశం వస్తుందో లేదో చూడాలి.

# పిచ్‌పై కొంత బౌన్స్ ఉంటుంది

దక్షిణాఫ్రికా పిచ్‌లు సాధారణంగా బౌలింగ్‌కు అనుకూలమైనవిగా పరిగణిస్తుంటారు. ఇక్కడ బౌన్స్, స్వింగ్ ఎక్కువగా ఉన్నందున, కింగ్స్‌మీడ్ క్రికెట్ స్టేడియం కూడా అదే పద్ధతిలో ఉంది. పిచ్‌పై కొంత బౌన్స్ ఉంటుంది. అయితే, బంతి బ్యాట్‌పైకి బాగా వస్తుందని భావిస్తున్నారు. డిసెంబర్ 10 ఆదివారం డర్బన్‌లోని కింగ్స్‌మీడ్ క్రికెట్ స్టేడియంలో భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. దీంతో భారత్-ఆఫ్రికా మధ్య సుదీర్ఘ సిరీస్ ప్రారంభం కానుంది. శుభమాన్ గిల్, రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్ తిరిగి జట్టులోకి రావడంతో, మెన్ ఇన్ బ్లూ చాలా బలంగా ఉంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో టీమిండియా టీ20 సిరీస్‌లోకి అడుగుపెడుతోంది.దక్షిణాఫ్రికా పిచ్‌లు సాధారణంగా బౌలింగ్‌కు అనుకూలమైనవిగా పరిగణిస్తుంటారు. ఇక్కడ బౌన్స్, స్వింగ్ ఎక్కువగా ఉన్నందున, కింగ్స్‌మీడ్ క్రికెట్ స్టేడియం కూడా అదే పద్ధతిలో ఉంది. పిచ్‌పై కొంత బౌన్స్ ఉంటుంది. అయితే, బంతి బ్యాట్‌పైకి బాగా వస్తుందని భావిస్తున్నారు. అవుట్ ఫీల్డ్ వేగంగా ఉంది. పరుగుల వర్షం కురుస్తుంది. మొత్తం మీద కింగ్స్‌మీడ్‌లో భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరగనున్న తొలి టీ20 మ్యాచ్ హై స్కోరింగ్ గేమ్. టాస్ గెలిచిన జట్టు ఛేజింగ్ ఎంచుకోవడం ఖాయం. అయితే ముందుగా బ్యాటింగ్ చేసే జట్టుకు రికార్డు కాస్త అనుకూలంగానే ఉంది. కింగ్స్‌మీడ్‌లో జరిగిన 18 టీ20 మ్యాచ్‌ల్లో లక్ష్యాన్ని ఛేదించిన జట్లు 8 సార్లు గెలుపొందగా, ముందుగా బ్యాటింగ్ చేసిన జట్లు 9 సార్లు విజయం సాధించాయి. ఈ వేదికపై సగటు తొలి ఇన్నింగ్స్ స్కోరు 143. డర్బన్ వేదికపై మెన్ ఇన్ బ్లూ గొప్ప ట్రాక్ రికార్డ్ కలిగి ఉంది. కింగ్స్‌మీడ్‌లో ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో మూడుసార్లు విజయం సాధించింది. ఒక మ్యాచ్ ఉత్కంఠగా టైగా ముగిసింది. వర్షం కారణంగా మిగతా మ్యాచ్‌లు రద్దయ్యాయి.



## చీలమండలో గాయం కారణంగా జట్టు నుంచి తప్పుకున్న లుంగి ఎంగిడి



నేటి నుంచి సౌతాఫ్రికాతో టీమిండియా టీ20 సిరీస్ జరుగనుంది. అయితే, దక్షిణాఫ్రికా జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. టీమ్ ప్రధాన ఫాస్ట్ బౌలర్ లుంగి ఎంగిడి టీమిండియాతో జరిగే మొత్తం సిరీస్‌కు దూరమయ్యాడు. ఎడమ కాలు చీలమండలో గాయం కారణంగా జట్టు నుంచి లుంగి ఎంగిడి తప్పుకున్నాడు. దీంతో భారత్‌తో జరిగే టీ20 సిరీస్‌కు రెండేళ్ల తర్వాత బ్యూరాన్ హెండ్రిక్స్ తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. బ్యూరాన్ హెండ్రిక్స్ చివరిసారిగా 2021లో సౌతాఫ్రికా తరఫున ఆడాడు. హెండ్రిక్స్ తన కెరీర్‌లో ఇప్పటివరకు ఒక టెస్టు, ఎనిమిది వన్డేలు, 19 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. అయితే, భారత్‌తో జరిగే టీ20 సిరీస్‌లో సౌతాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబడకు కూడా విశ్రాంతినిచ్చింది. దీంతో సఫారీ జట్టు బౌలింగ్ కి గెరాల్డ్ కోయెట్జీ, నాండ్రే బెర్గర్, ఒట్నీల్ బార్ట్‌మాన్, లిజార్డ్ విలియమ్స్ సారథ్యం వహించనున్నారు. ఇక, భారత్ వర్సెస్ సౌతాఫ్రికా మధ్య మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్ రేపటి నుంచి ప్రారంభం కానుంది. ఇందులో మొదటి మ్యాచ్ డర్బన్‌లో జరగనుంది. మిగిలిన రెండు మ్యాచ్‌లు డిసెంబర్ 12, డిసెంబర్ 14న జోహన్నెస్‌బర్గ్‌లో జరుగుతాయి. మూడు టీ20 మ్యాచ్‌లు ఆడిన తర్వాత రెండు జట్లు డిసెంబర్ 17 నుంచి 21 వరకు మూడు మ్యాచ్‌లు కొనసాగనున్నాయి.

## యానిమల్ సినిమాపై అల్లు అర్జున్ ప్రశంసల జల్లు




బాలీవుడ్ నటుడు రణబీర్ కపూర్ హీరోగా నటించిన ‘యానిమల్’ మూవీ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తుంది. మొదటిరోజు నుంచే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్‌ను పరుగులు పెట్టిస్తుంది. మొదటిరోజు ఈ సినిమా రూ.116 కోట్లు వసూలు చేయగా.. రెండో రోజు ఏకంగా రూ.236 కోట్లు వసూలు చేసింది. ఇక మూడో రోజు వరల్డ్‌వైడ్‌గా రూ.356 కోట్లు వసూళ్లు రాబట్టింది. తాజాగా ఈ చిత్రం రూ.563 కోట్లతో దూసుకుపోతుంది. ఇక ఇప్పటికే ఈ సినిమా చూసిన పలువురు సినీ ప్రముఖులు యానిమల్‌పై రివ్యూలు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా చూసిన టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చిత్ర యునిట్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. యానిమల్ సినిమా జస్ట్ మైండ్ బ్లోయింగ్ అని.. ఆ సినిమాటిక్ బ్రిలియన్స్ పిచ్చెక్కించిందని ట్విట్టర్ వేదికగా తెలిపాడు. రణబీర్ కపూర్ ఇండియన్ సినిమా ఎక్స్‌పీరియన్స్‌ను వేరే లెవల్ కు తీసుకువెళ్లావు. చాలా స్ఫూర్తిదాయకంగా ఉంది. మీ మ్యాజిక్‌తో నా నోట మాటలు రావడం లేదు. రష్మిక, బ్రిలియంట్ గా నటించావ్ ఇప్పటి దాకా నీ బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇది, ఇంకా ఇలాంటివి మరెన్నో చేయబోతున్నావని అర్థం అవుతోంది. బాబీ డియోల్ మీ నటన మమ్మల్ని సైలెంట్ చేసింది, మీ టెరిఫిక్ నటనకు నా రెస్పెక్ట్. యంగ్ హీరోయిన్ తృప్తి గుండెలను బ్రేక్ చేస్తోంది, ఇంకా చేస్తుందని భావిస్తున్నాను. మిగతా అందరు నటీనటులు, టెక్నీషియన్లు కూడా సినిమాను మరో లెవల్‌కి తీసుకు వెళ్లారు, వాళ్లందరికీ కంగ్రాట్స్. సందీప్ రెడ్డి వంగా జస్ట్ మైండ్ బ్లోయింగ్. మీరు అన్ని సినిమా పరిమితులను అధిగమించారు, మీరు మరోసారి మా అందరినీ గర్వపడేలా చేశారు. మీ సినిమాలు ఇప్పుడు మరియు భవిష్యత్తులో భారతీయ సినిమా ముఖచిత్రాన్ని ఎలా మార్చబోతున్నాయో నేను స్పష్టంగా చూడగలనని అల్లు అర్జున్ రాసుకొచ్చాడు. కాగా ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com